


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 22 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 337 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సింగరేణి ఉద్యోగాలకు నేడు నోటిఫికేషన్



# వారంలో ఫ్రీ విద్యుత్తు

**500కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా..**
**మార్చి 15లోపు రైతుబంధు బకాయిల చెల్లింపు**
**త్వరలో రైతు రుణమాఫీ, రైతుభరోసా**
**14 ఎంపీ సీట్లు సాధిస్తేనే యుద్ధం గెలిచినట్లు**
**బీఆర్ఎస్- బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి**
**పాలమూరుకు అన్యాయం చేసి జగన్‌కు కృష్ణా నీళ్లు అప్పగించిన కేసీఆర్**
**కోస్గి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**10 ఉమ్మడి జిల్లాల్లో 10 స్కిల్ యూనివర్సిటీలు**
**ఐటీ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడంలో చంద్రబాబు కీలకపాత్ర**
**అభివృద్ధి విధానాలను కొనసాగిస్తాం**
**పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తాం**
**తెలంగాణ వందేళ్ల భవిష్యత్తుకు సరిపడా ప్రణాళికలు.. సీఐఐ సదస్సులో రేవంత్‌రెడ్డి**




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్): మరో వారం రోజుల్లో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకాన్ని, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో యుద్ధం ఇంకా పూర్తి కాలేదని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 ఎంపీ స్థానాలు అప్పగించి యుద్ధాన్ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి రూ.4,369 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు కూడా ఉన్నారు. 3,083 మహిళా సంఘాలకు రూ.177.53 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను కూడా సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. నల్లమలలోని ఓ కుగ్రామం నుంచి వచ్చిన తనను కొడంగల్ ప్రజలు మూడుసార్లు ఆశీర్వదించి ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిని చేశారని, ఈ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మొదటి రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేశామని, మరో వారం రోజుల్లో మరో రెండు గ్యారెంటీలు అమలు చేయబోతున్నామని సీఎం తెలిపారు. రైతుబంధు బకాయిలు మార్చి 15వ తేదీ నాటికి పూర్తిగా చెల్లిస్తామన్నారు. త్వరలో రైతు రుణమాఫీ, రైతు భరోసా కూడా అమల్లోకి వస్తాయన్నారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పేరును ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. వంశీచంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా తన సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల శంఖారావం

## గద్దెపైకి సారలమ్మ నేడే

# సమ్మక్క తల్లి రాక

నేడు వనదేవతల సన్నిధికి కిషన్‌రెడ్డి.. 'జాతీయ పండుగ'పై ప్రకటన చేస్తారా?
రేపు మేడారానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్
జాతరలో భక్తులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు.. **9,695** మందికి చికిత్స
పార్కింగ్ ఏరియా నుంచి ఉచిత బస్సులేవి?.. మంత్రి చెప్పినా నడవని వైనం
ప్రైవేటు వాహనాలనూ వెళ్లనివ్వని పోలీసులు.. **5** కి.మీ నడిచి వెళ్తున్న భక్తులు
మేడారం జాతర భక్తులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు



ములుగు హనుమకొండ, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్): డప్పు చప్పుళ్లు.. కోయల నృత్యాలు.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ సారలమ్మ మేడారం గద్దెపైకి చేరుకుంది. ఫలితంగా మేడారం మహాజాతర లాంఛనంగా ప్రారంభమైంది. సారలమ్మను గద్దెకు తీసుకొచ్చే కార్యక్రమం ఉదయం ఆమె వెలసిన కన్నెపల్లి ఆలయం నుంచే ఆర్భాటంగా మొదలైంది. ఆలయాన్ని శుద్ధి చేసి.. ముగ్గులతో అలంకరించిన అనంతరం ఆదివాసీ పూజారులు సాయంత్రం ఏడుగంటల దాకా ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మ తల్లి రూపంలో ఆలయం నుంచి బయటకు వచ్చిన పూజారి సారయ్య.. భక్తుల మొక్కుల సమర్పణ నడుమ మేడారం దిశగా కదిలారు. కన్నెపల్లి నుంచి రెండు కిలోమీటర్ల దూరం దారిపొడవునా భక్తులు బారులుతీరి హారతులిచ్చారు. రాత్రి 12.11 గంటలకు సారలమ్మ గద్దెకు చేరుకుంది. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ నుంచి పగిడిద్ద రాజు, కొండాయి నుంచి గోవిందరాజును కూడా

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే

# రాజకీయాల నుంచి తప్పుకొంటం

## రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అసాధ్యం

## మాజీ ఆర్థిక మంత్రిగా చెప్తున్న : ఈటల

ఆత్మకూరు(ఎం)/యాదగిరిగుట్ట/మోటకొండూరు/నాగారం మోత్కూ రు, ఫిబ్రవరి 21: ఎన్నికల్లో అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటామని.. ఈ మాట తాను మాజీ ఆర్థిక మంత్రిగా చెప్తున్నానని మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యు డు ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర బుధవారం యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం), యాదగిరిగుట్ట, మోటకొండూరు, సూర్యాపేట జిల్లా నాగారం, మోత్కూరు మండలాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రధాని మోదీ నాయకత్వం అవసరమని చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మరో 20 ఏండ్ల వరకు కేంద్రంలో అధికారంలోకి రాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలు చెప్తూ పబ్బం గడుపుతున్నదని విమర్శించారు. 'రైతు రుణమాఫీ ఏమాయె?.. రైతుబంధు ఎటుపాయె?.. మహిళలకు రూ. 2500, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇప్పటి వరకు ఇవ్వడం చేతగాని ప్రభుత్వం ఇది'.. అంటూ ఎద్దేవా చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ సాధ్యంకాని హామీ అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లు వేసింది ప్రేమతో కాదని పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే మంత్రులను, కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.



# వైఎస్‌ను హత్య చేసింది ఎవరో నాకు తెలుసు

## నా జోలికి వస్తే మీ బాగోతాలు బయటపెడతా: ఎంపీ అర్వింద్

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని హత్య చేయించింది ఎవరో తనకు తెలుసని, తన గురించి మాట్లాడితే ఆ చిట్టా విప్పుతానని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి హెచ్చరించారు. నిజామాబాద్‌లో బుధవారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అర్వింద్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు వ్యక్తిగతంగా తనపైన, పార్టీ నేతలపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

తన జోలికొస్తే కాంగ్రెస్ నేతల బాగోతం బయటపెడతానని, వైఎస్‌ను హత్య చేసింది ఎవరో పేర్లతో సహా వెల్లడిస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు నెలల్లోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేయకుండానే బీజేపీ నాయకులను, ప్రధాని మోదీని విమర్శిస్తూ వ్యక్తిగతంగా దిగజారడం సరైన పద్ధతి కాదని చెప్పారు. తనపై, తన కార్యకర్తలపై ఎలాంటి ఆరోపణలు చేసినా ముందు సహించేది లేదని హెచ్చరించారు.



# విచారణకు రండి

## కవితకు సిబిఐ పిలుపు

ఢిల్లీమద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు సీబీఐ సమన్లు జారీ చేసింది. వచ్చే వారం విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొంది. గతంలో సీబీఐ.. కవిత ఇంట వద్ద స్టేట్‌మెంట్ తీసుకుంది. ఇక.. ఈ నెల 26న విచారణకు హాజరు కావాలని సీబీఐ నోటిసులు పంపింది. లిక్కర్ కేసులో ఇదివరకే కవితను సీబీఐ అధికారులు ఇంటి వద్ద విచారించారు. తాజాగా మళ్లీ సీబీఐ నోటీసులు ఇవ్వటంతో ఈ లిక్కర్ కేసులో కదలిక వచ్చింది.



# భారత్-గ్రీస్ బంధం బలోపేతం!

## ఢిల్లీలో గ్రీస్ ప్రధాని మిట్సొటకీస్ పర్యటన

### ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఆయుధ సంపత్తి తయారీ, అభివృద్ధి కోసం కలిసి పనిచేసేందుకు భారత్, గ్రీస్ దేశాలు అంగీకారానికి వచ్చాయి. గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సొటకీస్ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఢిల్లీకి విచ్చేశారు. తొలుత రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధీకి ఆయన నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు ఘనస్వాగతం లభించింది. తర్వాత ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సాధ్యమైనంత త్వరగా వలసలపై ఇరుదేశాలు ఒప్పందం చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఉగ్రవాదంపై పోరులో ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యతలు ఒకేలా ఉన్నాయని అనంతరం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రధాని మోదీ తెలిపారు. అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇద్దరం చర్చలు జరిపామని, అన్ని వివాదాలు, ఉద్రిక్తతలను చర్చలు, దౌత్యమార్గాల ద్వారా పరిష్కరించుకునేందుకు అంగీకారం కుదిరిందని వివరించారు. మోదీ గతేడాది ఆగస్టులో గ్రీస్‌లో పర్యటించినప్పటి నుంచి ఇరుదేశాల సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెరిగాయి.



# వారంలో ఫ్రీ విద్యుత్తు

పూరించారు. ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే కొడంగల్‌కు రూ. 4,369 కోట్లు మంజూరు చేశానని, ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డికి 50 వేల కంటే ఎక్కువ మెజారిటీ ఈ నియోజకవర్గం నుంచి ఇస్తే అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో రూ.5వేల కోట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కేసీఆర్‌పై విమర్శలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. కరీం2నగర్‌లో ఓడిపోతానని తెలిసి అక్కడి నుంచి పాలమూరుకు వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపించామని, కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత పాలమూరుకు అన్యాయం చేసి ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలు ఛీత్కరించినా కూడా పట్టించుకోకుండా, ఏ మొఖం పెట్టుకొని కేసీఆర్ అల్లుడు, కొడుకు.. నల్గొండ నుంచి ఒకరు, మహబూబ్‌నగర్ నుంచి మరొకరు పాదయాత్ర చేస్తారని ప్రశ్నించారు. పదేళ్లలో కేసీఆర్ రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసి ఏ ప్రాజెక్టులనూ పూర్తి చేయలేదని, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టం కంటే ఎక్కువ నష్టం చేశారని మండిపడ్డారు. పోతిరెడ్డిపాడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, ముచ్చుమర్రి, మల్యాల ద్వారా రోజుకు 12 టీఎంసీలను ఏపీ సీఎం జగన్ తరలించుకుపోతుంటే.. రోజా ఇంట్లో పులుసు తిని బలిసిపోయి కృష్ణా నీళ్లను జగన్‌కు అప్పగించారని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. పాలమూరును అభివృద్ధి ముసుగులో దోచుకొని వలసలకు కారణమయ్యారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2014లో నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జీఓ 69 తెస్తే దాన్ని పక్కన పెట్టారని, ఇప్పుడు సీఎం అయిన తర్వాత ఈ ప్రాంతానికి ఆ పథకం మంజూరు చేసుకొని శంకుస్థాపన చేసుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందంటే ఆలోచించవచ్చు కానీ, పదేళ్లలో పడావు చేసిన వారు క్షమార్హులు కారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

బేజేపీ, బీఆర్ఎస్ ఒకటే

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, మోదీ 2014లో పాలమూరు- రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తానని ప్రకటించి మోసం చేశారని సీఎం పేర్కొన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి, మరో ముగ్గురు బీజేపీ ఎంపీలు, ఆపార్టీ నేతలు డీకే అరుణ, జితేందర్‌రెడ్డి ఏనాడైనా వీటి సాధన కోసం కృషి చేశారా అని ప్రశ్నించారు. ఒకడు పొత్తు ఉంటుందని, ఒకడు పొత్తు ఉండదని, చెప్పుతో కొడతానని, చేతితో కొడతానని చెబుతూ డ్రామాలు ఆడుతున్నారని, బీఆర్ఎస్ గెలిచినా సరేగానీ కాంగ్రెస్ మాత్రం గెలవొద్దు అనే విధంగా బీజేపీ సిద్ధాంతం ఉందని సీఎం విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత రూ.6 లక్షల కోట్లు అప్పు చేసి కమీషన్ల కోసం కాళేశ్వరం కడితే మూడేళ్లు గడవకుండానే కుప్పకూలిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల కమీషన్లను మామ చెబితే హరీశ్‌రావు తీసుకువచ్చేవారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే బొక్కలు ఇరిగాయని రేవంత్‌ను ఎదుర్కోలేక అసెంబ్లీకి రాని పిరికి వ్యక్తి కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ ఎడమకాలి గోటికి కూడా కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ సరిపోదన్నారు. మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రెండేళ్లలో పూర్తిచేస్తామని చెప్పారు.

మీ వల్లే బాగున్నాం

కోస్గిలో పర్యటన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పలు మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి తమకు చేసిన సాయం గురించి వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. పోలేపల్లికి చెందిన పద్మమ్మ.. 2014లో తన కూతురు కృష్ణవేణి అనారోగ్యం పాలైనప్పుడు నాడు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌ను కలిశామని, ఆయన సాయం చేసి తన బిడ్డ ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. ఊట్కూరు మండలానికి చెందిన జోగిని హాజమ్మ.. 2013లో జోగినులను గ్రామ బహిష్కరణ చేయాలని కొందరు నిర్ణయించినప్పుడు, తాను జోగినులతో ఒక సంఘం ఏర్పాటు చేసి న్యాయం కోసం అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డిని కలిశానని చెప్పారు. రేవంత్ ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి జోగినుల దుస్థితి గురించి తెలియజేశారని, తమకు ఎంతో ఉపయోగపడే 139 జీవో రావడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఇద్దరు పిల్లలను ఇంజనీరింగ్, నర్సింగ్ చదివిస్తున్నానని రేవంత్‌కు తెలిపారు. రేవంత్‌రెడ్డికి జోగినులు రుణపడి ఉంటారని హాజమ్మ చెప్పారు.

పెట్టుబడిదారులకు పూర్తి సహకారం

రాష్ట్రంలోని యువతకు ఉద్యోగావకాలు కల్పించేలా, వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇప్పటికే 65 ఐటీఐలలో నైపుణ్య శిక్షణ కేంద్రాలను టాటా సంస్థ ఏర్పాటు చేస్తోందని, దీనికోసం రూ. 2 వేల కోట్లు పెట్టుబడులు పెడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సీఐఐ, తెలంగాణ డెవల్‌పమెంట్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి 10 జిల్లాల్లో పది స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వీటిలో అవసరమైన భాగస్వామ్యం కోసం టెక్ మహీంద్రా, టాటా సంస్థలతో మాట్లాడామన్నారు.

## గద్దెపైకి సారలమ్మ నేడే సమ్మక్క తల్లి రాక

గద్దెలపైకి చేర్చారు. అంతకుముందు పగిడిద్దరాజు-సమ్మక్క కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక మేడారం జాతర రెండో రోజు మరింత ప్రత్యేకం. సారలమ్మ గద్దెకు చేరుకోగా సమ్మక్క గురువారం గద్దెపైకి రానుంది. సమ్మక్క ఆగమనం కోసం ఉదయమే ఏర్పాట్లు మొదలవుతాయి. తొలుత మేడారంలోని సమ్మక్క గుడిని శుద్ధి చేస్తారు.

మామిడి తోరణాలు కడతారు. శక్తిపీఠాన్ని ఎర్రమన్నుతో అలికి ముగ్గులు వేస్తారు. పూజారులు అడవికి వెళ్లి వెదురు వనం, అడెరాలు తెచ్చి గద్దెపై నిలుపుతారు. ఆడెరాలను పసుపు, కుంకుమతో అలంకరిస్తారు. సాయంత్రం ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య నేతృత్వంలో పూజారుల బృందం చిలుకల గుట్ట సమీపంలోకి వెళతారు. అక్కడి నుంచి గుట్టపైకి ప్రధాన పూజారి ఒక్కరే వెళతారు. అక్కడ ఉన్న సమక్క రూపమైన కుంకుమ భరిణ, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేసి కృష్ణయ్య ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ఈ పూజాతంతు అంతా గోప్యంగా జరుగుతుంది. ఆ తర్వాత పూజారి తల్లి స్వరూపాన్ని తీసుకొని కిందకు వస్తున్నట్టు సంకేతం ఇస్తారు. తల్లిని తీసుకొని ఆయన కిందకు దిగగానే అక్కడ మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు.. సమ్మక్కకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లికి గౌరవ సూచకంగా ఎస్పీ గాల్లో మూడు రౌండ్లు తుపాకీని పేల్చుతారు. గుట్టపై నుంచి సమ్మక్క కిందకు ఏతెంచే వరకు గుట్ట కింద ఆదివాసీ కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తారు. డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తారు. ఆట పాటలతో అలరిస్తారు. పూజారులు సమ్మక్క తల్లితో కిందకు దిగిన తర్వాత అత్యంత వేగంగా మేడారం గద్దెవైపు కదులుతారు. దారి పొడవునా భక్తులు బారులుతీరి నిల్చుంటారు. మంగళహారతులు పడతారు. కోళ్లు, గొర్రెలను బలిస్తారు. వీలైనంత మేరకు రాత్రి 9-10 గంటల మధ్య సమ్మక్కను గద్దెపైకి పూజారులు తీసుకువచ్చేలా జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. సమ్మక్క గద్దెపైకి చేరుకోవడంతో జాతర మరోస్థాయికి చేరుతుంది.

ఐదు కి.మీ నడుచుకుంటూ మేడారానికి..

మేడారం జాతర కోసం పార్కింగ్ స్థలాల దాకా వచ్చే భక్తులకు అక్కడి నుంచి ఇబ్బందులెదురవుతున్నాయి. అక్కడి నుంచి మేడారానికి ఐదు కిలోమీటర్ల దూరం!! ఆర్టీసీ బస్సులు, కార్లు, వ్యాన్లు, జీపులు, బైక్‌ల వంటి ప్రైవేటు వాహనాలను పార్కింగ్ స్థలాల వరకే పోలీసులు అనుమతిస్తున్నారు. అక్కడి నుంచి లోపలికి బస్సులు సహా ఏ వాహనాలను అనుమతించకపోవడంతో భక్తులు మూటాముల్లె నెత్తిన పెట్టుకొని ఐదు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూనే వెళుతున్నారు. అయితే పార్కింగ్ స్థలాల నుంచి భక్తులను ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేర్చుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించినప్పటికీ అది అమలు కావడం లేదు. బుధవారం ఉదయం వరకు జనం పలుచగానే కనిపించినప్పటికీ సారలమ్మ వచ్చే వేళ సాయంత్రానికి ఒక్కసారిగా జనం తాకిడి పెరిగింది. జాతర నలువైపుల నుంచి ప్రవాహంలా భక్తులు తరలివస్తుండటంతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. మేడారంలోకి ప్రవేశించే అన్ని మార్గాల వద్ద మోహరించిన పోలీసులు ప్రవేటు వాహనాలను అక్కడే నిలిపివేశారు. ప్రత్యేక పాస్‌లు ఉన్న వాహనాలనే లోపలికి అనుమతించారు. అయితే ప్రత్యేక వాహనాలేవీ ఏర్పాటు చేయకుండా భక్తులను మరీ ఐదు కిలోమీటర్ల మేర నడిపించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జ్వరం, తేలు, కుక్క కాట్లతో... కోతుల దాడితో

మేడారం మహాజాతర జాతరలో భక్తులకు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. భక్తుల్లో కొందరు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటికే మేడారం 30పడకల ఆస్పత్రితో పాటు జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో 9,695మంది చికిత్స పొందినట్లు అధికారులు తెలిపారు. బుధవారం 30పడకల ఆస్పత్రిలో 2,079మంది చికిత్స పొందారని వెల్లడించారు. ఉదయం 8 గంటల వరకు 849మంది జ్వరంతో, 679 మంది గాయాలతో శిబిరాల్లో చేరారు. 526 మంది గుండె సంబంధసమస్యలతో చికిత్స పొందారు. తేలు కాటుతో 15 మంది, కుక్కలు, కోతుల దాడిలో గాయపడిన 10 మందికి చికిత్స అందించినట్లు ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు.

మేడారానికి తొలిసారి రాష్ట్రపతి రాక

మేడారం జాతరకు ప్రముఖులు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మేడారానికి వచ్చి వనదేవతలను దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకొని, అక్కడి నుంచి సైనిక హెలికాప్టర్‌లో మేడారానికి వస్తారు. మేడారానికి ఓ రాష్ట్రపతి రానుండడం మహాజాతర చరిత్రలో ఇదేతొలిసారి. ఫలితంగా జాతర ప్రాశస్త్యం మరింత విస్తృతమవుతుందని భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా శుక్రవారమే మేడారానికి రానున్నారు. గద్దెల వద్ద తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సీఎం వెంట పలువురు మంత్రులు వచ్చే అవకాశం ఉంది. ఇక రెండేళ్ల క్రితం మేడారం జాతరకు విచ్చేసిన గవర్నర్ తమిళిసై ఈసారి కూడా వచ్చి వనదేవతలను దర్శించుకోనున్నారు. తల్లులను దర్శించుకునేందుకు గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మేడారానికి రానున్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కిషన్ రెడ్డి సమీక్ష చేస్తారు. కాగా మేడారాన్ని జాతీయ పండుగగా ప్రకటించాలన్న డిమాండ్ చాన్నాళ్లుగా ఉంది. అయితే మేడారం జాతరను జాతీయ పండుగగా ప్రకటించే విషయం ఆలోచిస్తామని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు ఈ క్రమంలో గురువారం ఈ విషయంలో కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేయొచ్చునన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పోరాట స్ఫూర్తికి నిదర్శనం సమ్మక్క సారలమ్మ: ప్రధాని

సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం మేడారం మహా జాతర అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీల అతిపెద్ద పండుగల్లో ఒకటైన మేడారం జాతర బుధవారం ప్రారంభమైన సందర్భంగా ట్విటర్ (ఎక్స్) వేదికగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు జరుపుకొనే అతిపెద్ద పండుగల్లో ఒకటైన ఈ మహాజాతర.. మన సాంస్కృతిక వారసత్వానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. చైతన్య శక్తికి అద్దం పట్టే మహా వేడుక అని.. భక్తి, సంప్రదాయం, సామూహిక భావనల మహా సమ్మేళనం అని పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మలకు ప్రణమిల్లి.. వారి ఐక్యత, పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

అక్కడ బెల్లమే బంగారం!

సమ్మక్కసారలమ్మలకు నైవేద్యంగా బెల్లం.. టన్నులకొద్దీ బెల్లం ఉన్నా వాలని ఈగలు!

వరంగల్: మేడారం జాతరలో బెల్లాన్ని బంగారం అని పిలుస్తారు. ఇక్కడ ప్రసాదం కూడా బెల్లమే. ఒకానొక సందర్భంలో మేడారంవైపు వచ్చిన కొందరు సంపన్నులు సమ్మక్కను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. వారి కోర్కెలు నెరవేరడంతో మళ్లీ రెండేళ్ల తరువాత జాతరకు వచ్చి స్వర్ణాభరణాలు, విలువైన కానుకలు సమర్పించారట. దాన్ని చూసిన ఓ నిరుపేద భక్తుడు 'మా ఇష్టదైవమైన నీకు ఏమీ సమర్పించుకోలేకపోతున్నాం.. బతుకే బరువైన మేం అంత బంగారం ఎక్కిడి నుంచి తీసుకురావాలి? నీ అనుగ్రహం ఎలా పొందాలమ్మా' అంటూ సమ్మక్కను వేడుకొని కనీళ్లు పెట్టుకున్నాడట. దీంతో సమ్మక్క ఆ భక్తుడికి రాత్రి కలలో కనిపించి 'బిడ్డా... నీ దగ్గరున్న బెల్లమిస్తే చాలు.. బంగారం ఇచ్చినట్లే.. బెల్లాన్ని నైవేద్యంగా పెడితే నీ కోర్కెలు తీరుస్తా' అని చెప్పిందట. దీంతో ఆ పేదవాడు నిలువెత్తు బెల్లాన్ని తూకం వేసి తల్లికి సమర్పించుకున్నాడని, ఆ తర్వాత ఆ పేదవాడి కష్టాలు తీరాయని చెబుతుంటారు. ఇక అప్పటి నుంచి సమ్మక్క, సారలక్కలకు బెల్లాన్ని నైవేద్యంగా సమర్పిస్తే, తమ కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే మేడారం జాతరలో గద్దెల వద్ద కిలోల కొద్దీ బంగారాన్ని (బెల్లం) తీసుకొచ్చి భక్తులు సమర్పిస్తుంటారు. తిరుగు ప్రయాణంలో మాత్రం గద్దెల వద్ద నుంచి చిటికెడు బెల్లం కావాలని పోటీపడతారు. ఒకానొక సందర్భంలో ఆ బెల్లం కోసం తొక్కిసలాట కూడా జరుగుతుంది. బెల్లం ఎక్కడుంటే అక్కడ ఈగలు చేరటం సాధారణం. మేడారంలో మాత్రం టన్నుల కొద్దీ బెల్లం ఉన్నా ఈగలు మాత్రం పెద్దగా రావు. క్యూ లైన్లలో గంటల తరబడి బెల్లం బుట్టలతో భక్తులు నిలబడి తల్లుల దర్శనానికి వేచి ఉన్న సమయంలోనూ బెల్లంపై ఈగలు వాలవు. ఇంత పెద్ద మొత్తంలో బెల్లం పోగవుతున్నా ఈగల చికాకు లేకపోవడానికి కారణం ఇక్కడ బెల్లం అమ్మవారి ప్రసాదం కావటమే అన్న విశ్వాసం భక్తుల్లో ఉంది. సమ్మక్క మహిమ వల్లే భక్తులు సమర్పించే బెల్లంపైకి ఈగలు వాలవని భక్తులు విశ్వసిస్తారు.

దివ్యౌషధం కూడా

మేడారం మహాజాతరకు శతాబ్దాల చరిత్ర ఉంది. కాకతీయుల కాలం నుంచే ఇది జరుగుతోంది. పూర్వం సుదూరాల నుంచి మైళ్లకొద్దీ ప్రయాణించి మేడారానికి చేరుకొని దాదాపు వారంరోజులు గడిపేవారు. ఈ క్రమంలో ఆకలైనప్పుడు త్వరితశక్తిని అందించే స్వభావం కలిగిన బెల్లం లేదా బెల్లం పానకంతో తయారుచేసే ఆహారపదార్థాలను తినేవారు.అలాగే జాతర సమయంలో ఎగిసిపడే దుమ్మూ, ధూళిని పీల్చడం ద్వారా శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో బెల్లం చప్పరించడం ద్వారా శ్వాసనాళాల్లోని సమస్యలను తొలగించవచ్చని నమ్మేవారు. దీంతో జాతరలో బెల్లమే ప్రసాదంగా మారిందని కథ కూడా ప్రాచుర్యంలో ఉంది.

## 'పాలమూరు-రంగారెడ్డి'ని పండబెడతరా?

**కొడంగల్, నారాయణ్‌పేటకు ఇదే ప్రాజెక్టు కరెక్ట్**

**తక్కువ ఖర్చు, సమయంలోనే సాగునీరు ఇవ్వొచ్చు**

**భేషజాలకు పోయి జూరాల ఎత్తిపోతలకు ఆమోదం**

**కేసీఆర్‌కు పేరొస్తుందనే కాంగ్రెస్ చెడగొట్టే పని**

**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ధ్వజం**

హైదరాబాద్, ఫిబ్రవరి 21 తొంబై శాతం పనులు పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పండబెడతారా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. కొడంగల్, నారాయణ్‌పేట ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో సాగునీటిని అందించవచ్చని తెలిపారు. దానిని కాదని తక్కు వ నీటి లభ్యత, ఎక్కువ ఖర్చు, ఎక్కువ సమయం తీసుకునే జూరాల ఎత్తిపోతల పథకంతో నీటిని అందించాలనే నిర్ణయం పై పునరాలోచించాని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ చైర్మన్ ఏ వెంకటేశ్వరరెడ్డితో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జూరాల సామర్థ్యం కేవలం 6.50 టీఎంసీలేనని, కేవలం 40 రోజులు మాత్రమే వరద ఉంటుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. కేసీఆర్‌కు ఎక్కడ పేరొస్తుందనే భేషజాలకు పోతు న్నారని విమర్శించారు. పునరాలోచించి జూరాల నుంచి ఎత్తిపోసే నిర్ణయపై పునరాలోచన చేయాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి హితవు పలికారు.



## సింగరేణి ఉద్యోగాలకు నేడు నోటిఫికేషన్

హైదరాబాద్:ఫిబ్రవరి 21సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులు, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నట్లు ఆ సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారుసింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) ఎన్.వి.కె.శ్రీనివాస్‌లతో బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారుఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు..

## మా ఫోకస్ అంతా అభివృద్ధిపైనే




తెలంగాణలో ఎన్నికలు అయిపోయాయి..ఇపుడెవరూ రాజకీయాలు చేయడం లేదు..తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే అన్నారు రేవంత్. బుధవారం హైదరాబాద్ లో సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో విద్యా, నైపుణ్యాభివృద్ధి అంశంపై జరిగిన సమావేశానికి చీఫ్ గెస్టుగా రేవంత్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రూ.2000 కోట్లలతో 64ఐటీఐలను స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లుగా డెవలప్ చేయబోతున్నట్లు చెప్పారు. స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు కోసం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్ మెంట్ లో జాయిన్ అయిన విద్యార్థులకు డిగ్రీ సర్టిపికెట్స్ ఇవ్వబోతున్నామన్నారు.

ఈ ప్రభుత్వం అందరిదీ..మీరు కోరుకుంటేనే ఇక్కడికి వచ్చామని.. రాష్ట్రాభివృద్ధికి అందరి సహకాం అవసరమన్నారు. ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలన్నదే మా విధానమని.. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు సీఎం.
రాజకీయాలు ఎలా ఉన్నా వైఎస్, చంద్రబాబు, కేసీఆర్ హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు రేవంత్. అభివృద్ధి విషయంలో మా ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవన్నారు. నగర అభివృద్ధి కోసం గత పాలకులు తీసుకున్న మంచి నిర్ణయాలను కొనసాగిస్తామని చెప్పారు. గతంలో అవుటర్ రింగ్ రోడ్ అవసరం లేదని కొందరు అన్నారని%ూ% ఇప్పుడది హైదరాబాద్ కు లైఫ్ లైన్ గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## బీజేపీతో పొత్తు పెట్టుకొనే గతి పట్టలేదు

**మతఛాందసవాద పార్టీతో మాకేంటి పని?**

**అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వచ్చింది కేవలం 18 శాతం ఓట్లే**

**బీఆర్ఎస్ పార్టీని విమర్శించేందుకు సిగ్గుండాలి**

**కాంగ్రెస్‌కు గ్యారెంటీలు అమలు చేసే దమ్ముందా?**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 21: బీజేపీతో పొత్తు పెట్టుకునే గతి తమకు పట్టలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మతఛాందసవాద పార్టీతో కలిసి నడవాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. బుధవారం ఆయన జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 37 శాతం ఓట్లు సా ధించి 39 సీట్లు గెలిచామని, 18 శాతం ఓట్ల తో 8 సీట్లు సాధించిన బీజేపీతో తమకు పొత్తు అవసరం లేదని కుండబద్దలు కొట్టారు. 4 వేల ఓట్లు రాని బీజేపీ వారు లక్ష ఓట్ల మెజార్టీ తెచ్చుకున్న బీఆర్ఎస్‌ను విమర్శించేందుకు సిగ్గుండాలని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో బీజేపీ లేదని, తెలంగాణ కొరకు రాజీనామా చేయనివారు, ప్రజలకోసం జైలుకు పోనివారు, పోరాడని బీజేపీ నేతలు ఏ మో హం పెట్టుకొని విమర్శిస్తున్నారని ప్రశ్నించా రు. ఈ పదేండ్లలో ఎన్ని నిధులు తెచ్చారు? ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు? ఎన్ని వర్సిటీలు తె చ్చారు? ఎన్ని ప్రాజెక్టులకు జాతీయ హోదా తెచ్చారో? కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు స్టీల్ ఫ్యాక్టరీ తెచ్చారా? కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ తెచ్చారా? తెలంగాణలో ఏం ఒరగబెట్టారని రథయాత్రలు చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని స్పష్టం చేశారు.

గ్యారెంటీలు అమలు చేసే దమ్ముందా?
కాంగ్రెస్‌కు ఆరు గ్యారెంటీలు అమలు చేసే దమ్ముందా? అని కడియం ప్రశ్నించారు. అధికార దాహంతోనే కాంగ్రెస్ పార్టీ అమలుకు సా ధ్యం కాని హామీలు ఇచ్చిందని అన్నారు. గ్యా రెంటీలను అమలు చేయలేక ఏడాదిలోపే కాం గ్రెస్ సర్కార్ ప్రజల ముందు నవ్వుల పాలవుతుందని జోస్యం చెప్పారు. అధికార దాహం తో కాంగ్రెస్ ప్రజలకు హామీల రూపంలో అరచేతిలో వైకుంఠం చూపించిందని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు.

## అవినీతి జ్యోతికి రిమాండ్

**చంచల్ గూడ జైలుకు తరలింపు**



కాంట్రాక్టరు నుంచి రూ.84 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగజ్యోతిని నాంపల్లి కోర్టులో ఏసీబీ అధికారులు హాజరు పర్చారు. ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఏసీబీ కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత వారం జగజ్యోతి నివాసంలో సోదాలు చేసిన అధికారులు రూ.65,50,000 నగదు, రూ.1,51,08,175 విలువైన 3.639 కిలోల బంగారం, ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భూముల విలువ అంచనా వేయాల్సి ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆమెకు ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తుల విలువ రూ.50 కోట్లకు పైగా ఉండవచ్చని భావిస్తున్నారు.

## గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

### వనదేవతల పూజా కార్యక్రమాల్లో మొక్కులు చెల్లించుకుని నిలువెత్తు బుట్ట బంగారం సమర్పించుకున్న రామగుండం ఎమ్మెల్యే







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 21/అక్షరం న్యూస్:**
గోదావరిఖని గంగానగర్ గోదావరి నది బ్రిడ్జి తీరం ఒడ్డున వెలిసిన సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీ సమేతంగా సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నిలువెత్తు బుట్ట బంగారం అమ్మవారికి సమర్పించారు. అనంతరం వన దేవతలను మొక్కుకుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలు ప్రసాదించాలని వారి పిల్ల పాపల్ని చల్లంగా చూడు తల్లి అని వనదేవతలకు మొక్కులు చెల్లించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మికమైన జాతర అని సమ్మక్క సారలమ్మ లను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారుల కు,కమిటీ వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నానని భక్తులకు ఏవైనా ఆటంకాలు ఎదురైతే నా దృష్టికి తీసుకురండని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులతో పాటు,కార్పొరేటర్లు,జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు,పలు విభాగాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాలి...!

### శివయ్య ఆలయంలో వైభవంగా నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర పనులను తొందరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ గౌతమి.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గౌతమి ఆలయ అధికారులతో కలసి గుడి చెరువు పార్కింగ్ ప్లేస్ ఆలయ ప్రాంగణము లో జాతర ఏర్పాట్లు పరిశీలించారు.మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యము ,పటిష్టమైన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .వీరి వెంట ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఈ ఈ రాజేష్, మునిసిపల్ కమిషనర్ అన్వేష్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఎడ్ల శివ, తదితరులు ఉన్నారు.

## ఆగని కన్నీళ్లు 18 ఏండ్ల జైలు శిక్ష అనంతరం దుబాయ్ నుండి తిరిగి వచ్చిన జిల్లా వాసులు...!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పట్టువదలని కృషితో...
18 ఏండ్ల జైలు జీవితం అనంతరం దుబాయ్ నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు.
అందరికీ విమాన టిక్కెట్లు సమకూర్చిన మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్.
ఆగని కన్నీళ్లు... 18 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులను కలుసుకున్న జైలు పక్షులు.
18 సంవత్సరాలుగా జైల్లో మగ్గుతున్న 5 గురు జిల్లా వాసులు.
రెండు నెలల క్రితం దుబాయ్ జైల్ నుండి విడుదలైన కోనరావుపేట మండలానికి చెందిన దండుగుల లక్ష్మణ్.
మరొకరు రెండు రోజుల క్రితం విడుదలై ఇంటికి చేరుకున్న రుద్రంగి మండలం మనాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు.
దుబాయ్ కోర్టు క్షమాభిక్షతో ఇంటి బాట పడుతున్న జిల్లా వాసులు.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్):**
ఈ నెల 21 న విడుదలై స రాష్ట్రానికి చేరుకున్న పెద్దూర్ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరు అన్నదమ్ములు.చందుర్తి మండలానికి చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చేనెలలో విడుదల రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలానికి చెందిన ఒక్కరు గోళం నాంపల్లి, శివరాత్రి హనుమండ్లు, కొనరావుపేట గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మణ్ దుబాయ్ కి వెళ్ళారు.వెళ్లిన ఆరు నెలల అనంతరం నేపాల్ కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్మెన్ హత్యకు గురయ్యాడు. అక్కడే పని చేస్తున్న జిల్లా వాసులు ఈ ఐదుగురు కేసులో ఇరుక్కున్నారు.భాష సరిగా రాకపోవడంతో పోలీసులకు ఏం చెప్పారో తెలియదు కానీ శిక్ష రుజువు కావడంతో దుబాయ్ కోర్టు మొదట పదేళ్లు జైలు శిక్ష వేశారు.అనంతరం అప్పిలుకు వెళ్ళగా 25 ఏళ్ల శిక్ష విధించింది. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమా భిక్ష పెడితే విడుదల అవకాశం ఉండగా 2011లో ఎమ్మెల్యే కేటీఆర్ చొరవ తీసుకొని ఒకసారి నేపాల్ కూడా వెళ్లి వచ్చారు. నేపాల్ కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాధ, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాభిక్ష పై సంతకాలు చేయించారు.వారికి ఆర్థికంగా కేటీఆర్ పదిహేను లక్షల రూపాయల చెక్కును అందించారు. అప్పుడే దుబాయ్ లో చట్టాలు మారడంతో విడుదల గగనమైంది వీరి క్షమాభిక్ష పిటిషన్ దుబాయ్ కోర్టు కొట్టి వేసింది. సెప్టెంబర్ లో మంత్రి కేటీఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో మళ్ళీ కేసు వేయించడం, కేంద్ర విదేశాంగ శాఖ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్మెంట్ సాధించి ఈ కేసులో క్షమాభిక్ష కోరడం కోసం మంత్రి దుబాయ్ లో అక్కడి అధికారులతో సమీక్షించారు.జైల్లో ఉన్న మా భర్తని తీసుకురావడానికి మాజీ మంత్రి కేటీఆర్ అనేక ప్రయత్నాలు చేసిన కృషి సఫలం అయ్యాయని అతనికి మేము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

## ఏ.ఐ.టియుసి కొత్తగూడెం ఏరియా పిట్ కార్యదర్శిగా మామిడిపల్లి మధుకృష్ణ

### వర్కుషాప్ కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తా: మధుకృష్ణ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్**
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో పిట్ కమిటీ సభ్యుల నియామకం జరిగింది. డిసెంబర్ లో జరిగిన సింగరేణి కార్మిక సంఘ ఎన్నికలలో గుర్తింపు సంఘంగా గెలుపొందిన తరువాత కార్మిక సమస్యల పరిష్కారం కోరకు యాజమాన్యంతో చట్టబద్ధంగా సంప్రదించి పరిష్కరించడానికి మైన్స్, డిపార్ట్మెంట్ పిట్, సేఫ్టీ, టెంపుల్, వర్క్ మెన్ తదితర కమిటీల నియామకం జరిగింది. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో పిట్ కమిటీలు ఏర్పాటులో భాగంగా పిట్ కార్యదర్శిగా కామ్రేడ్ మామిడిపల్లి మధు కృష్ణను ఎన్నుకున్నట్టు బ్రాంచ్ సెక్రటరీ వట్టికొండ మల్లికార్జున్ తెలిపారు. పిట్ కమిటీ సభ్యులుగా బండ గౌరీ వరప్రసాద్, ఆధి రాజేందర్, గుమ్మడి మురళి, ఎం సాంబశివరావు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లుగా ఎం మనోజ్(ఈఅండ్ఎం), బి.వెంకట్ రామ్ లను నియమిస్తూ లేఖను వర్క్ షాప్ హెచ్ఓడి టీ.శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా మధుకృష్ణ మాట్లాడుతూ పిట్ కార్యదర్శి గా తనను ఎన్నుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. యూనియన్ తన మీద పెట్టిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తూ, వర్కుషాప్ కార్మిక సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తూ ఏఐటీయూసీ నాయకత్వ పెద్దల అండతో పరిష్కరిస్తూ నిస్వార్థంగా కార్మికులకు సేవ చేసుకుంటానని తెలిపారు. తమ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, అధ్యక్షులు వి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, యూనియన్ అడ్వైసర్ శేషయ్య, బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున్, కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ వంగా వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి వీరస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కి ఎమ్మెల్యే పరామర్శ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కలిసి పరామర్శించారు అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జరిగిన ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు ఎమ్మెల్యే విజయరమణరావు

## మిట్టపల్లిలో టీబీ నమూనాల సేకరణ కార్యక్రమం..




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)**
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీబి నివారణ అధికారి జిల్లా వైద్యాధికారైన డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని సంకల్పంతో మిట్టపల్లి గ్రామంలో
టీబీ వ్యాధి లక్షణాలున్న వారి యొక్క కళ్ళే నమూనాలు సేకరించారు. గ్రామ ప్రజలకు టీబీ వ్యాధి పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లు సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టీబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్, టీబి ల్యాబ్ సూపర్వైజర్ సంజు కుమార్, ఏఎన్ఎం పద్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్**
**పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**
**సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.21 /అక్షరం న్యూస్**
ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10200 మంది, 2వ సంవత్సరం 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్నా పత్రాలను భద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిండెంట్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లుకు విధులు కేటాయించినట్లు చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ జారీ చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని చెప్పారు. సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లుపై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర వైద్యసేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుండి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లుకు లేఖలు వ్రాయాలని చెప్పారు. విద్యార్థులు బయాందోళనలకు గురికాకుండా, ధైర్యంగా పరీక్షలు వ్రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని చెప్పారు. పరీక్షలకు కొద్దిరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. నూరుశాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూలు తయారు చేయాలని ఆర్ ఐఓ సులోచనారాణికి సూచించారు. పాసులు లేని వ్యక్తులను ఎట్టిపరిస్థిల్లో కేంద్రాల్లోకి అనుమతించొద్దని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలాక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడర ని నిబంధన అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. విద్యార్థులు పరీక్షల గురించిన సందేహాలు నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించి పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేసుకోగలరని ఆమె తెలిపారు. బి. బిక్షం, జూనియర్ అసిస్టెంట్ - 9704661714ఇ. శివకుమార్ జూనియర్ అసిస్టెంట్ 9346913069 ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఎల్ పి ఓ రాజీవ్ కుమార్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ అధికారులు వెంకటరత్నం, ప్రభాకర్ రావు, కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ విజయబాబు మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెంశేషు, మున్సిపల్ కమిషనర్ పాల్వంచ కే మురళి తదితరులు పాల్గొన్నారు.

## పది కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన బిజేపి జిల్లా అధ్యక్షుడిపై చర్యలేవి..?

- చుంచుపల్లి మండలంలో ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి :యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.21/అక్షరం న్యూస్**
చుంచుపల్లి పల్లి మండలం విద్యానగర్ కాలనీ లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ పద్దతిలో ఇంటి నెంబర్ పొంది నిర్మాణాలు చేపడుతున్న భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యానగర్ కాలనీ పంచాయితీలో సుమారు పది కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని రంగాకిరణ్ కబ్జా చేసి అతని భార్య పేరున అక్రమ పద్దతిలో ఇంటి నెంబర్ 3-1-235/1జీ పొందడమే కాకుండా సదరు స్థలంలో పంచాయితీ రాజ్ చట్టాలకు, ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు చేడుతున్నారని ఆరోపించారు. అతనికి ఉన్న రాజకీయ పలుకుబడితో కేంద్రమంత్రుల నుండి, ఎంపీల వరకు పైరవీలు చేస్తూ అధికారులను ప్రలోబాలకు గురి చేస్తూ యదేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నా, నెల రోజులుగా పంచాయతీ కార్యదర్శి మొదలు జిల్లా కలెక్టర్ వరకు పిర్యాదులు చేసినా నేటికీ స్పందించడం లేదని ఆరోపించారు. ప్రధాన జాతీయ రహదారిపై బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్న అదికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ధనుంజయ్, జంగం జశ్వంత్, బాబులాల్, శంకర్, సిద్దు పాల్గొన్నారు.



# జాతీయ నూతన విద్యావిధానం 2020ని రద్దుచేయాలి

## అజాద్ విద్యార్థి నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ



**పెద్దపల్లి టౌన్ జనవరి 21 అక్షరం న్యూస్**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా కాషాయకరణ కార్పొరేటికరణను ప్రోత్సహిస్తూనే పాఠ్యంశాలలో మనువాద సిద్ధాంతాన్ని అమలుపరచే క్రమంలో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం 2020ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని నూతన విద్యా విధానం రద్దు కోసం అఖిల భారత విద్యార్థి సదస్సు కంపెయిన్ లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫి పరిశోధక విద్యార్థి అజాద్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 25 26 తారీకులలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని యొక్క కార్యక్రమంలో మేధావులు ప్రొఫెసర్లు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు రెండు రోజులపాటు ఈ సదస్సులో పాల్గొని ఎన్ఈపి జాతీయ నూతన విద్యా విధానం 2020 వలన బడుగు బలహీన అణగారిన వర్గాలకు విద్య వ్యవస్థలో జరిగే నష్టాలను వారు ఈ చర్చలో వివరిస్తారని వారు మాట్లాడారు అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు నిదానాపురం కొమురయ్య మరియు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేశారనీ అన్నారు న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020తో పాటు నూతన విద్యా పాఠ్య ప్రణాళిక 2023ను తీసుకొచ్చి స్వేచ్ఛ సమానత్వం లౌకితత్వం అనే రాజ్యాంగ విలువల స్థానంలో మనుధర్మన్ని అమలుచేసే ప్రయత్నము చేస్తున్నారునీ అందులో భాగంగానే డార్విన్ సిద్ధాంతాన్ని తొలిగిస్తాం హెడ్గేవర్ పాఠాన్ని ప్రవేశ పెడతాం అని చెప్తున్నారు అలాగే భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉందనీ అలాగే విద్యకాషాయికరణ కార్పొరేటికరణ చేస్తూ పెద బడుగు బలహీన మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం జరుగుతున్న ఇట్లాంటి సందర్భంలో దేశ వ్యాప్త విద్యార్థులందరిని ఏకం చేసి సమాన శాస్త్రీయ విద్య కావాలని ఇట్లాంటి అంద విశ్వసలను పెంచే విద్య విధానాలు వెనక్కి తీసుకోవాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో భారత్ బచావో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బోడకుంటి శంకరయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం జర్నలిస్ట్ బాలసాని రాజయ్య విద్యార్థి నాయకులు భరత్ గణేష్ శ్రావణ్ సనత్ విక్రమ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కోమట్లగూడెంలో పడకేసిన పారిశుద్ధ్యం

## సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పట్టించుకోని అధికారులు

## పల్లెప్రకృతి వనం ఎండితే అటుచూసేవారేరీ...?









**మహబూబాబాద్ జిల్లా గంగారం ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్)**

ఏజెన్సీ ప్రాంతంలో సరైన నిర్వహణ లేక పారిశుద్ధ్యం పడకేసింది ఎటు చూసినా చేత్త చేదారంతో పల్లెలు కంపు కొడుతున్నాయి కోమట్లగూడెం గ్రామంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది గ్రామంలో ఉండే డ్రైనేజీలు పూర్తిగా ధ్యంసమైన పరిస్థితులు నెలకొన్నాయి దీంతో డ్రైనేజీలోని మురుగు నీరు ఎక్కడెక్కడ నిలిచిపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు ఇటివల గ్రామాల్లో పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినా పనులు మాత్రం పెద్దగా జరగతాయి గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ పంచాయతీల నిర్లక్ష్యం కారణంగా అమలలో మాత్రం విఫల మాయ్యారని గ్రామంల్లో పేరుక పోయిన చేత్త చేదారంతో మురుగు నీరు చూస్తేనే తెలుస్తుంది కోమట్లగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనం గురించి చెప్పనక్కర్లేదు పంచాయతీ సెక్రటరీ పట్టించుకోక పోవడంతో గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఎండి పోయింది ప్రభుత్వం గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్న సంకల్పంతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే అధికారులు ఎవరుఅటువైపు చూడకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోంది గ్రామాలకు కొత్త శోభ తీసుక రావడానికి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలు సూచించింది లక్షకు పైగా నిధులు కేటాయించి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే కోమట్లగూడెం గ్రామ పల్లె ప్రకృతి వనంపై అధికారులు మాత్రం శ్రద్ధ తీసుకోకపోవడంతో పర్యవేక్షకరువైంది గ్రామాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి

# బతుకమ్మ చీరలు ఎటు పాయే

## - ఎలక్షన్ కోడ్‌తో ఆనాడు ఆగిన పంపిణీ రేషన్ డీలర్ల దగ్గర ఉన్నాట్లా....

## -అధికారుల ఆధీనంలో ఉన్నట్టా



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్)**

గంగారం మండలం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రేషన్ షాపుల్లో డీలర్ల ద్వారా పంపిణీ చేసే బతుకమ్మ చీరలు గత సంవత్సరం అక్టోబర్ నెలలో పంపిణీ చేయాల్సి ఉండగా కమిషన్ ఆదేశాల ప్రకారం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల కోడ్ అమలు కావడటంతో బతుకమ్మ చీరలను తాత్కాలికంగా నిలిపివేశారు డిసెంబర్ నెలలో ఎన్నికల కోడ్ ముగిసిన మహిళలకు పంపిణీ చేయాల్సి న చీరలు ఇంత వరకు పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం అంతు పట్టని విషయం అప్పటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు సోదరిగా భావించి కోట్ల రూపాయల వ్యయం తో పంపిణీ చేసే బతుకమ్మ చీరలను బాధ్యతాయుతంగా పంపిణీ చేయాల్సి న అధికారులే దాన్ని ప్రక్కకు పడేయడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది గంగారం మండల వ్యాప్తంగా మహిళలకు పంచాల్సిన బతుకమ్మ చీరలు మండల వ్యాప్తంగా కోంత పంచారు చీరలను పంచే బాధ్యత మండల ప్రజా పరిషత్ పంచాయతీ సెక్రటరీ ద్వారా రేషన్ డీలర్లు కు అందించిన చీరలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి? పంపిణీ ప్రక్రియ చేపట్టాని కారకులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి ఎలక్షన్ కోడ్ ముగిసిన బతుకమ్మ చీరలను పంపిణీ చేయకుండా అధికారులు మౌనం వీడి పేదలకు బతుకమ్మ పండుగ చీరలు పంపిణీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

# అయోధ్య వెళ్తున్న ప్రత్యేక వాహనం

## - జండా ఊపి ప్రారంభిస్తున్న మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్



**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్,ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం నుండి అయోధ్యలో బాలరాముని దర్శనానికి వెళ్తున్న భక్తుల ప్రత్యేక వాహనాన్ని పెద్ద శంకరంపేట లోని రామాలయం వద్ద బుధవారం మండల బిజెపి అధ్యక్షుడు కాషాయ జండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో కామారెడ్డి నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్ లో అయోధ్యకు తరలి వెళ్లారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్. మంగలి కృష్ణ.. బుగుడాల కృష్ణ ఆర్ఎస్ఎస్ బాద్యులు సీతారామారావు దేశ్పాండే.. వీరప్ప.. సంతోష్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గంట దంపతులకు పాత్రికేయుల సన్మానం




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:**

మండలంలోని కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి దంపతులను రామగిరి పాత్రికేయ బృందం బుధవారం సన్మానించారు. విజయవంతంగా గ్రామ సర్పంచ్ గా విశేషమైన సేవలు అందించడం పట్ల గంట దంపతులను ప్రెస్ క్లబ్ సభ్యులు పోలు మధు సూత్రం శ్రీధర్ సురేష్ కిరణ్ ప్రవీణ్ శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కేంద్రంలో భక్తిశ్రద్ధలతో వీరభద్ర స్వామి ఊరేగింపు, నంది కోళ్ల సేవ.





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్)**


నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శివ స్వాముల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వీరభద్రస్వామి ఊరేగింపు నందికోళ్ల సేవా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శివదీక్ష గురు స్వామి పలుస విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శివ స్వాములు వీరభద్ర స్వామి ఊరేగింపు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ శివాలయంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో ఆఫీసు, బస్టాండ్,శ్రీపురం చౌరస్తా, నాగనూలు చౌరస్తా,కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. ఊరేగింపులో భాగంగా పాండురంగయ్య బృందం ఆధ్వర్యంలో ఖడ్గాలు,నంది కోళ్ల సేవ కార్యక్రమాన్ని నిర్వహించి స్వాములు శూలాలు గుచ్చుకోవడంతోపాటు,టెంకాయలు పగలగొట్టి విన్యాసాలు వైభవంగా నిర్వహించారు. వీరభద్ర స్వామి ఊరేగింపు కార్యక్రమానికి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున శివ స్వాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ దీక్ష గురు స్వామి విజయ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామి శివ దీక్షలుప్రారంభమై 31 ఏళ్లు అవుతుందని అన్నారు. హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గత నాలుగేళ్లుగా వీరభద్ర సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాండురంగయ్య గుప్త బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాండురంగయ్య గుప్తా,కోటేశ్వర్, రాజారత్నం,వంశీ,రాజు, నాగేశ్వర్,విక్రమ్,వినయ్, వివిద ప్రాంతాల నుండి శివదీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ భాషలందు తెలుగు భాషకు ప్రత్యేక స్థానం వుంది.

## -సెయింట్ మేరీస్ కరస్పాండెంట్ హె.చ్ఎం. ఫాదర్ అశోక్ .

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 21, అక్షరం న్యూస్.**

ప్రపంచ భాషలందు తెలుగు భాషకు ప్రత్యేక స్థానం వుందనీ సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో తెలుగు అక్షరాల మాదిరిగా విద్యార్థులు కూర్చొని అద్భుతమైన ప్రదర్శన నిచ్చారు. ఈ సందర్భంగా ఫాదర్ అశోక్ మాతృభాష దినోత్సవ ప్రత్యేకత ను వివరించారు. ఈ నాటి బంగ్లా దేశీయులు చేసిన భాషా ఉద్యమానికి నివాళిగా,యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించడం తో ప్రపంచవ్యాప్తంగా భాష దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ వినయ్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో అగ్నిప్రమాదం

## మంటలను ఆర్పి, భారీ నష్టం వాటిల్లకుండా కాపాడిన పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి– 21 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ లో ఒక ఇంటికి అగ్ని ప్రమాదం సంభవించిందని, భారీ నష్టం వాటిల్లకుండా మంటలను పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది ఆర్పడం జరిగిందని పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో హనుమాన్ నగర్ లో గల ఒక గూన ఇంటికి ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదం సంభవించిందనే విషయం మంథని శ్రీనివాస్ ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి భారీ మంటలను అదుపు చేసి పక్కనే గల రెండు రూములకు ప్రమాదం సంభవించకుండా, భారీ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. సుమారు గంటపాటు శ్రమించి అగ్నిమాపక సిబ్బంది పూర్తిగా మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు, అగ్ని ప్రమాదం విస్తృతం కాకుండా నియంత్రించడం జరిగింది. అగ్ని ప్రమాదంలో సుమారు 4 లక్షల 50 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆ ఇంటిలో అద్దెకు ఉంటున్న ధారవేణి రవి, దర్శనాల సంజీవ్ తెలిపారు. అగ్ని ప్రమాదంలో దారవేణి రవికి సంబంధించిన నిత్యావసర వస్తువులు, బంగారం, వెండి, గ్యాస్ సిలిండర్ సర్టిఫికెట్స్ బట్టలు కొంత నగదు, దర్శనాల సంజీవ్ కు సంబంధించిన టీవీ, బట్టలు, ఇతర వస్తువులు కాలిపోయి నష్టం వాటిల్లిందని తెలిపారు. పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది సమయానికి స్పందించి మంటలు విస్తరించకుండా అదుపు చేయడం ద్వారా దాదాపు ఆరు లక్షల రూపాయల నష్టం వాటిల్లకుండా కాపాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది మహమ్మద్ సిరాజుద్దీన్, పి.చంద్రయ్య, కే.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి...!

## ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్)**

ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో నూతన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు..ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు వైద్యరంగానికి ప్రాధాన్యమిస్తున్నదన్నారు..హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుతో ప్రతీ పల్లెలో ప్రజల చెంతకే వైద్యం చేరుతోందని దీని వలన ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుందన్నారు..నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు..పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు..

# వృద్ధులకు చేతికర్రల పంపిణీతో పాటు నిరంతర అన్న వితరణ...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్):**

మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో కొద్దిమంది వృద్ధులు నడవలేని స్థితిలో ఉండడం వల్ల వారికి ట్రస్ట్ సభ్యులు గొంగళ్ళ రవికుమార్ అందించిన చేతికర్రలు వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, చల్లా సత్తయ్య, వీరగొని ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# చేతి పంపుకు మరమ్మత్తు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం బేగంపేటలోని 11వార్డు ఆదర్శ్ నగర్ లో గల చేతి బోరు చెడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా బుధవారం మరమ్మత్తు చేయించి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రాంమోహన్,కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వార్డు మెంబర్ మాధాసి శ్రీనివాస్ , నాంపెల్లి చంద్రయ్య,పందిల్ల నారాయణ ,తోటపెల్లి రమేష్, పాల్గొన్నారు.

# డిఎం.హెచ్.ఓ శిరీషను మానసికంగా వేధిస్తూ, విధులకు ఆటంకం కలిగిస్తున్నారు..

- వైద్య,ఆరోగ్య శాఖలోని అన్ని నియామకాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ నిర్ణయిస్తుంది
- డిఎం.హెచ్.ఓ శిరీష పై చేస్తున్నవన్ని అసత్య ఆరోపణలే మెడికల్,హెల్త్ ఉద్యోగుల జేఏసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎం.హెచ్.ఓ డా.జేవీఎల్ ల్.శిరీష పై కుల సంఘాలు చేస్తున్నవన్ని అసత్య ఆరోపణలేనని తెలంగాణ మెడికల్,హెల్త్ ఉద్యోగుల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యోగులు ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్ శిరీష పై గిరిజన సంఘాలు చేస్తున్న ఆరోపణలపై తెలంగాణ మెడికల్,హెల్త్ ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు, ఆరు నెలల నుండి కొన్ని గిరిజన సంఘాలు వైద్య ఆరోగ్య శాఖపై మరియు డిఎం అండ్ హెచ్ ఓ దగ్గర ఒక వ్యక్తి తాను చెప్పిన డిమాండ్లు నెరవేర్చలేదని వాస్తవాలను తన వెనుక ఉన్న గిరిజన సంఘం నాయకులకు చెప్పకుండా, ఇతర సంఘ నాయకులను తప్పుదోవ పట్టిస్తూ అబద్ధాలను నిజం చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తూ డిఎంహెచ్ఓ శిరీష ను మానసికంగా వేధిస్తూ, వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. 5,6 నెలల నుండి సోషల్ మీడియా వేదికగా మరియు పత్రికలలో నిరాధారణ ఆరోపణలు చేస్తూ డిఎం అండ్ హెచ్ఓ ను మానసిక శోభకు గురిచేస్తూ వేధించడమే పనిగా పెట్టుకుని దుష్ప్రచారం చేస్తుంటే కేసు పెట్టకపోతే రాచ మర్యాదలు చేస్తారా ఘాటుగా స్పందించారు. వైద్య ఆరోగ్య శాఖ లో నియామకాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఉంటుందని, ఆ కమిటీ కులం కుశంగా పరిశీలన చేసి తర్వాత మాత్రమే నియామకాలు ఇస్తారని,అది కూడా తెలియకుండా అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన నిజాలు అబద్ధం కావని, అబద్ధం నిజం కాదని డిఎం అండ్ హెచ్ ఓ వద్ద చేసిన డిమాండ్లు కప్పిపుచ్చుకొని , ఐదు ఆరు నెలల నుండి ఒక జిల్లా అధికారిని వేధించడమే సంఘం ఉద్దేశము, పనిగా పెట్టుకున్నారని, ఇలాంటి అసత్య ఆరోపణలను మెడికల్ అండ్ హెల్త్ జెఎసి తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. కావున గిరిజన సంఘాల నాయకులు ఇప్పటికైనా వాస్తవాలను తెలుసుకొని అసత్య ఆరోపణలు మానుకోవాలని మెడికల్ జేఏసీ కోరింది. ఈ కార్యక్రమంలో గొంది వెంకటేశ్వర్లు, జేఏసీ చైర్మన్ కన్వీనర్ శ్రీనివాసరావు, కృష్ణయ్య, రమేష్ బాబు, విజయ్ కుమార్, కారం వెంకటేశ్వర్లు ,బి రాంప్రసాద్, యూనియన్ వేణుగోపాల్, హరికిషన్ తదితరులు కోరుతున్నారు.

# సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్..





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : మండల కేంద్రం నందు బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని బి హరిచంద్ర నాయక్ అధ్యక్షతన భద్రాచలం ఐటిడిఏ గిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్, ఆర్డీవో ఎం మంగీలాల్, భద్రాచలం టౌన్ సిఐ రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం ఎల్లవేళల తోడు ఉంటుంది మరియు గిరిజనులు అధికారికంగా ఈ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించు కోవడం చాలా సంతోషకరమని అన్నారు.

ఐ టి డి ఎ, పి ఓ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ గిరిజనులకు ఎల్లప్పుడూ ఐటీడీఏ నుండి సహాయ సహకారాలు ఉంటాయి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు మరియు గిరిజనులకు ఎల్లప్పుడు తోడు ఉంటును అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా బంజారా సేవా సమితి భద్రాచలం ఆధ్వర్యంలో బోగ్ - బండారో కార్యక్రమం నిర్వహించినాము. బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అడుగుజాడలో నడవాలని, ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, జాతీ ఐక్యత కోసం అందరూ పాటుపడాలని, పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సాధువులు నిర్వహించిన బోగ్ బండారో కార్యక్రమంలో అధికారులు సేవాలాల్ మహారాజ్ ను భక్తిశ్రద్ధలతో ధ్యానిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ, సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించి, ప్రభుత్వానికి అధ్యక్షుడు బి హరి చందర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం శిశు మందిర్ విద్యార్థులు మరియు బిఈడి కళాశాల విద్యార్థులు బంజారాల సాంప్రదాయ నృత్యాలు తో అలరించారు, ఈ కార్యక్రమానికి డిడి ట్రైబల్ వెల్ఫేర్ మనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ఏపిఓ డేవిడ్ రాజు, తాసిల్దార్ నాగేశ్వరావు, ఏటిడిఓ నరసింహారావు, ఆర్ ఐ వికులాల్ నాయక్, మరియు బంజారా సంఘ నాయకులు బి కృష్ణ నాయక్, బి బన్సులాల్, బి వీరు నాయక్ నాయక్, బి సైదులు నాయక్, జి భావసింగ్ నాయక్, బి తార చందు, భూక్య సాయి కౌశిక్, తూర్పాక సర్పంచ్ బి చందు నాయక్, పూజారి బి నాగేశ్వరావు, బిచ్చ నాయక్, బి జూమ్ లాల్, బి శిల్ప గిరిజనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు- ఘనంగాస్వామి వార్ల కల్యాణం





వెల్గటూర్ /జగిత్యాల/ అక్షరం న్యూస్:- మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జాతర ఈరోజు నుంచి ప్రారంభం అయినట్లుఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ పాకల్ల నరేష్, ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం గోధూళి సుముహూర్తాన అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది. మొదట ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి ప్రత్యేక పూజల అనంతరం కంకణ ధారణ, మాంగళ్య ధారణ గావించారు ఆలయ అర్చకులు.ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం ఇరువైపులా మెట్లు, క్యూలైన్ల ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ,భక్తులు పాల్గొన్నారు.



## నేడు మండలానికి మంత్రి పొన్నం రాక

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి నేడు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నారు. బుధవారం ప్రారంభమైన సమ్మక్క- సారలమ్మ జాతర సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలో పర్యటించనున్నారు. ముల్కనూర్, కొత్తకొండ గ్రామాల్లోని సమ్మక్క- సారలమ్మలను దర్శించుకొని, మొక్కులు చెల్లించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ పిలుపునిచ్చారు..

## గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు,వసతిగృహాలకు వంట సామాగ్రి సరఫరా నిమిత్తం దరఖాస్తులకు ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు మరియు వసతిగృహాలకు కావాల్సిన వంట సామాగ్రి మరియు ఇతర వస్తువులు సరఫరా నిమిత్తం పాన్ కార్డు, టిన్ కార్డ్, బ్యాంక్ ఖాతా కలిగిన అర్హులైన ఏజెన్సీల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అసక్తిగల ఏజెన్సీల యజమానులు, ఉపసంచాలకులు (గి. సం.) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి ఈ నెల 22 నుండి 27 వ తేదీ 3-00 గంటల వరకు( అన్ని పని దినాలలో) దీనికి సంబంధించిన షెడ్యూల్ పొందవచ్చని, షెడ్యూల్ ధర 3,000/- ఉప సంచాలకులు (గి.సం.) ఐటీడీఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందాలని, ధరావత్ సొమ్ము 1,00,000/-డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో షెడ్యూల్ తో పాటుగా సమర్పించాలని అన్నారు. పూర్తిచేసిన షెడ్యూల్ స్వీకరించడానికి ఆఖరి తేదీ ఈ నెల 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఉపసంచాలకులు( గి. సం.) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నందుగల బాక్సులో వేయాలని, ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ భద్రాచలం హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, సంబంధించిన యజమానులు శాంపిల్స్ తీసుకొని రావాలని ఆయన అన్నారు.

## అగ్నిపథ్ స్కీం ద్వారా యువతన మోసం చేస్తున్న బీజేపీ..చింతిరాల అరుణ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : సైన్యంలో దేశ సేవ కోసం ప్రాణాలైనా ఇస్తాము, దేశం సరిహద్దులో కొట్లాడుతాము, పెద్దయ్యాక సైనికుడిని అవుతానని కలలుగనే యువత ఆశలపై నీళ్ళు చల్లింది బీజేపీ ప్రభుత్వం. అగ్నిపథ్ స్కీం ద్వారా 16 నుండి 21 సంవత్సరాల వయసు లోపు వారిని సైనికులుగా తీసుకొని, కేవలం నాలుగు సంవత్సరాల కాంట్రాక్ట్ తర్వాత, దేశానికి సేవ చేసిన యువతకు ఎటువంటి హామీ లేకుండా బయటికి పంపిస్తుంది. గతంలో సైనికులుగా చేరి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరే అవకాశం ఉండేది. రిటైర్ అయిన తర్వాత వారికి పెన్షన్లు మరియు ఇతర ప్రయోజనాలు ఉండేవి. కానీ ఈ అగ్ని పథ్ స్కీం ద్వారా సైనికులకు ఈ ప్రయోజనాలు లేకుండా చేసింది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ స్కీంను రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగిస్తుంది. కాబట్టి యువత ఆలోచన చేసి ఇలాంటి తప్పుడు నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.

## ప్లాస్టిక్ నష్టాలపై ఎన్.ఏస్.ఏస అవగాహన ర్యాలీ






సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 21, అక్షరం న్యూస్.

జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు కనగర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో బుధవారం రోజు పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలుగు నష్టాలపై, స్వచ్ఛ గ్రామ అవగాహన ర్యాలీ నిర్వచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి గ్రామంలోని అన్ని వీధులలో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి సందీప్ మాట్లాడుతూ మా గ్రామంలో విద్యార్థులు చేపట్టిన ర్యాలీ వల్ల గ్రామంలోని ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించి స్వచ్ఛ గ్రామం పై దృష్టి మరులుస్తారని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రావణ్,ఇంచార్జ్ అంబటి కుమార్, అధ్యాపకులు సురేష్, సంతోష్, భరత్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు మంచి ఫలితాలు సాధించాలి

**దీకొండ భూమేష్.**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 21, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం ఐత రాజు పల్లి మాజీ ఎం.పీ.టీ.సీ. మండల తెరాస పార్టీ కన్వీనర్ లయన్స్ క్లబ్ సభ్యులు దీకొండ భూమేష్ కుమార్ తన వివాహ వార్షికోత్సవ సందర్భంగా భూపతిపూర్ గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థినిలకు పరీక్ష ప్యాడు పెన్నులు అందించారు.ఈ సందర్భంగా దీకొండ భూమెష్ మాట్లాడుతూ, విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని,పదవ తరగతిలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థినులకు బహుమతుల తో పాటు సన్మానం చేస్తామని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో దీకొండ భూమేష్ కుమార్ దంపతులు, ఐత రాజు పల్లి గ్రామం వాస్తవ్యులు మధుకర్ రెడ్డి, కొమరవెల్లి రమణ చారి,తో పాటు హాస్టల్ యాజమాన్యం ఎస్. ఓ. స్వప్న, టీచర్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 21 /అక్షరం న్యూస్ :/
మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో తాజాగా చేపట్టిన మాదిగల జోడో యాత్ర వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. పిడమర్తి ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని ఆయన నివాసంలో కలిసియాత్ర గురించి వివరించారు. మాదిగల పంతం కేంద్రంలో బీ జే పీ అంతమని తెలిపారు. కేంద్రం మాదిగలను విస్మరిస్తోందని, మాదిగ జాతిని మేలుకొలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పందిస్తూ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మాదిగ రాజకీయ వేదిక చైర్మన్ ఒక్కలగడ్డ సోమచంద్రశేఖర్ నరేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాన్ ఎదురెదురుగా ఢీ..




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ :/
ఏపీఎస్ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాను ఎదురుగా ఢీకొన్న సంఘటనలో బస్ డ్రైవర్ కు కుడికాలు విరగగా నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం మండలం మినవోలు గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరువూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడ నుండి వయా కంచికచర్ల మీదగా తిరువూరు వెళ్లే క్రమంలో మినవోలు గ్రామ సమీపంలోమధిర వైపు నుండి విజయవాడ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ డ్రైవర్ గేదెలను తప్పించబోయే క్రమంలో రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను 108 ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

## ఖిల్లాను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలి... మంత్రి తుమ్మల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి21/ అక్షరం న్యూస్ :/
నగరం నడిబొడ్డున ఏళ్ల చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను మంచి పర్యటక తీర్చిదిద్దేందుకు డిపీఆర్ రూపొందించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ పర్యటిక శాఖ అధికారులతో ఖమ్మం పోర్టు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌలిక సదుపాయాల ఖమ్మం ఖిల్లాలో రోప్ వే తాగునీరు టాయిలెట్స్ పార్కింగ్ ఫుడ్ కోర్ట్ మెట్ల రైలింగ్ లైటింగ్ గజి బోస్ సీటింగ్ బెంచ్ లు విద్యుత్ సరఫరా కోట ప్రాంత పర్యవేక్షణతో కూడిన ఇతర పర్యటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి కోరారు. ఆర్యాలజీ అండ్ మ్యూజియం శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ తెలంగాణ పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్లు రామకృష్ణ శ్రీధర్ జిల్లా పర్యటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఏసిపి తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 21 /అక్షరం న్యూస్ :/
ఖమ్మం రూరల్ మండలం నూతన ఏసిపి తిరుపతిరెడ్డిని సత్యనారాయణపురంలోని కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసీపీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు వెంకటరెడ్డి ప్రతాపనేని రఘు యాదాల లింగయ్య హనుమంతు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**-జిల్లా పరిషత్ చొప్పదండి బాలుర పాఠశాల లో కార్యక్రమం**



చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష లలో ఒత్తిడి గురి కాకుండా, మానసిక ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదివేందుకు తద్వారా మంచి మార్కులు సాధించేందుకు ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పృథ్వీరెడ్డి ( ఎండి. సైకాలజిస్ట్) మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు వాటి నివారణకు సంబంధించిన అనేక విషయాలను వారికి వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు నిద్రలేమి ,తలనొప్పి ఉన్నవారు సరైన ఆహార నియమాలను పాటిస్తూ, అవసరమైతే వైద్యుల వ సంప్రదించి భయం లేకుండా పదవ తరగతి వార్షిక ఆత్మవిశ్వాసంతో సంసిద్ధులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాస్ బి రాహుల్(కోఆర్డినేటర్స్), ఏఎన్ఎం విజయలక్ష్మి , ఆశ వర్కర్స్ సునీత, లావణ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి గణితం, సైన్స్ టాలెంట్ పరీక్ష లో వీణాదరి విద్యార్థుల ప్రతిభ

- శ్రీ రామానూజమ్ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్ష లో
- ప్రతిభ కనబరిచిన వీణాదరి విద్యార్తులు




చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్ )
భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణితం,సైన్స్ టాలెంట్ పరీక్ష లో వీణాధారి విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచారు. 8వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా, 3వ తరగతి చదువుతున్న అనుమాండ్ల నైనీషా, జాతరకొండ సాక్షిత్ జిల్లాలో వరుసగా 2, 3వ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ప్రకటించారు. అదనంగా, జి. శ్రేయ 10వ తరగతి విద్యార్థిని, 7వ తరగతి విద్యార్థి వై.రంజిత్‌కుమార్, 6వ తరగతి విద్యార్థి ఇ.సంతోష్, 4వ తరగతి విద్యార్థులు ఎం.శ్రేయాన్ష్, ఏ.దీక్షితలు జిల్లా కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. విద్యార్థులు తమ అవార్డులను మాజీ ఐఏఎస్ అధికారి,లోక్‌సత్తా పార్టీ జాతీయ కన్వీనర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగుపల్లిలోని ఎం ఎల్ ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. స్వామి మాల ధరించిన స్వాములను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. శివనామ సంకీర్తనలు, భజనలకు శివస్వాములు తాండవ మాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామేశ్వరం నరసింహ , వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్, గణేష్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ : కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని శివసాయి నగర్ ఫేజ్ 2 లో సమస్యలను కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్రతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటి పరిష్కరించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతాధికారుల సహకారం తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కాలనీ ప్రెసిడెంట్ సురేష్, కాలనీ సెక్రటరీ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ జవాన్లు, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తమకు తెలియజేయాలి : కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం 17వ వార్డులో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. వార్డులోని సమస్యలను స్థానిక కౌన్సిలర్ ఉషారాణిని అడిగి తెలుసుకున్నారు. 17వ వార్డులో ఉన్న గొల్లభావిని, పాత గ్రామపంచాయతీ ఆఫీస్ లోని బ్యాలెట్ బాక్స్ ల గురించి, వార్డు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తమకు తెలియజేయాలని, వాటిని పరిష్కరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డి.నరసింహ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ సుదీర్, శానిటేషన్ సూపర్వైజర్ లచ్చిరాం, వార్డు సూపర్వైజర్ జనార్దన్ రెడ్డి, శానిటేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ 7 వ వార్డులో సమస్యలను పరిష్కరిస్తాం : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ : బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7 వ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. బుధవారం 7 వ డివిజన్ పరిధిలోని పీఎన్‌టీ కాలనీ, బీ బ్లాక్‌లో రాత్రివేళల్లో వెలుతురు ఉండే విధంగా నూతన హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. అందుకే హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, మిస్బొద్దిన్, ఆరిఫ్, కుద్బుద్దిన్, అబుబాకర్,ఇక్బాల్, రసూల్, రాజు గరుబ్, ఉస్మాన్, నదిం, బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు - ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 21 /అక్షరం న్యూస్ : గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తుల పై స్పెషల్ డ్రైవ్. నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుధవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీస్టేషన్ లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ తాగి వాహనాలు తీసేటప్పుడు వాహనదారులు వారి యొక్క కుటుంబసభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించాలని ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సెలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు. మళ్లీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ హెచ్చరించారు. పట్టణం లోని వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఇక నుండి ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# ఇంటర్, టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం
- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్): ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్ లను సమయానుకూలంగా నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

**-గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 28 వ తేదీ నుంచి మార్చి 19 వ వరకు నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4609 మంది, సెకండియర్ విద్యార్థులు 3934 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 18 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పదో తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. మొత్తం విద్యార్థులు 6475 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 35 సెంటర్ లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. ఈ సమావేశంలో డీఈఐఓ మోహన్, డీఈఓ రమేష్ కుమార్, డీపీఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈ జానకి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మహేష్ బాబు, సెస్, పోస్టల్, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు మేనిఫెస్టోను అధ్యయనం చేయాలి :

**మంచి సమాజం కోసం అందరం కలిసి కృషి చేయాలి..**

**ఏజే రమేష్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు..**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి 21 / అక్షరం న్యూస్ :

176 వ రెడ్ బుక్ డే సందర్భంగా కొత్తగూడెం టౌన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ భూక్యా రమేష్ అధ్యక్షతన కమ్యూనిస్ట్ ప్రణాళిక - సమకాలీన పరిస్థితులపై స్టడీ సర్కిల్ ను బుధవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 176 సంవత్సరాల క్రితం మార్క్స్ ఎంగేజ్ కలిసి ఉమ్మడిగా రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో (కమ్యూనిస్టు ప్రణాళిక ) అచ్చు అయ్యాక మానవాళికి అందించి కార్మిక, కర్షక వర్గానికి ఒక దిక్సూచిగా నిలిచిన మహోన్నతమైన గ్రంథం కమ్యూనిస్టు మేనిఫెస్టో అని అన్నారు. మానవ పరిణామ క్రమం లో భూమి పుట్టుక నుండి నేటి సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను ముందుగానే శాస్త్రీయ పద్ధతిలో సోషలిస్టు వ్యవస్థను ఎలా అర్థం చేసుకోవాలో, నేటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అధ్యయనం ఎలా చేయాలో చెప్పిన వాస్తవిక రూపం కమ్యూనిస్టు ప్రణాళిక అని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు మేనిఫెస్టోను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పౌరుడు అధ్యయనం చేయాలి అని అన్నారు. ప్రకృతిలో ఏర్పడిన అనేక మార్పులను గమనించి , తమ లాభాల కోసం బడా కార్పోరేట్లకు అనుకూలంగా మార్చుకొని పబ్బం గడుపుకుంటున్న డబ్బున్న వాళ్లకు వ్యతిరేకంగా ఎలా ముందుకు సాగాలో, అన్యాయాలకు , దోపిడీలకు, అవినీతికి, పేదరికానికి కారణాలు ఏమిటో కమ్యూనిస్టు ప్రణాళికలో వివరించబడిందన్నారు . ప్రతి సమస్యకు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు మేనిఫెస్టోను అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మానవతాదృక్పథంతో ప్రజలు అందరూ సమానంగా ఉండాలని సోషలిస్టు స్థాపన కోసం, సమసమాజ నిర్మాణం కోసం అధ్యయనం తప్పనిసరి అని అన్నారు. గత చరిత్రను అధ్యయనం చేస్తేనే భవిష్యత్తుకు బాటలు వేయగలమని అన్నారు. అందరూ విధిగా సమాజంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేసి విశ్లేషణ చేసి ప్రజలకు అర్థమయ్యేలా చైతన్యం కలిగించి పోరాటాలకు సన్నద్ధం చేయాలన్నారు . మంచి సమాజం కోసం అందరం కలిసి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, పట్టణ నాయకులు డి.వీరన్న, నందిపాటి రమేష్, ఎలగిండ రఘు, కొత్తపల్లి రమేష్ బాబు, లింగయ్య, గడల నరసింహారావు, నాజర్, నాగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# సమాచార హక్కు చట్టం వికాస సమితి క్యాలెండర్ ఆవిష్కరణ. .





ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 21(అక్షరంన్యూస్)

సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణారెడ్డి ఆదేశాల

ప్రకారం జిల్లా క్యాలెండరు ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెంటాల నారాయణ మాట్లాడుతూ ప్రజలు సమాచార హక్కు చట్టం వినియోగించుకొని అవినీతి రహిత సమాజం ఏర్పాటు కోసం పాటుపడాలని, సమాచార హక్కు చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడం, ప్రభుత్వ పనిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, అవినీతిని అరికట్టడం, మన ప్రజాస్వామ్యాన్ని నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా ఉండాలన్నారు. పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచేందుకు పాలించిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మెరుగ్గా అమర్చబడి ఉంటుందన్నారు.

ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం ఒక పెద్ద అడుగు అని ఆయన అన్నారు. తల్లాడ మండలం తహసిల్దార్ రవి కుమార్, ఎంపీడీఓ ఆఫీస్ సూపరిండెంట్ వాణి, ఏఎస్ఐ జేవియర్ సమాచార హక్కు వికాస సమితి ఖమ్మం జిల్లా క్యాలండర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ పణితి రమేష్ బాబు,సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కందుల నారాయణరావు,తల్లాడ మండలం

సభ్యులు గడేసుల వెంకటేశ్వర్లు, రమేష్ , బాబు, పద్మ, లక్ష్మీ, పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చేర్మెన్ కలసిన ముస్తాబాద్ కాంగ్రెస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-21(అక్షరం న్యూస్)

హాజ్ భవన్ హైద్రాబాద్ లో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సయ్యద్ అహ్మద్ దుల్లా హుస్సేన్ ని ముస్తాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీసీసీ జనరల్ సెక్రటరీ పెద్దిగారి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి బుధవారం కలిసారు. వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించినట్లు తెలిపారు

# ఎంపీడీవో ను సన్మానించిన కారోబార్లు



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో టీ. విజయ కుమారు ను తిమ్మాపూర్ మండల కారోబార్ల సంఘం అధ్యక్షుడు బుడిగే అంజయ్య, వివిధ గ్రామాల కరోబార్లు పప్పు శ్రీనివాస్, పాతుకుల అంజయ్య, గోదారి శ్రీనివాస్, గంగు మల్లేశం, భాస్కర్, అసాద సురేష్, దుర్గం శంకర్, ఆడిశర్ల జగన్, బాలయ్య ఎంపీడీవోను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ బి. కిరణ్ కుమార్, ఏఈ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో మాతృభాష దినోత్సవం..






ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాతృబాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నన్నయ పోతన కవయిత్రి రూపాల్లో ప్రదర్శనలు చేశారు. అనంతరం తెలుగులో మాట్లాడటం పొడుపు కథలు, వ్యాసరచన, తెలుగు ఉపాధ్యాయులు ఎలగందుల సుచరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపధ్యాయులు, విద్యార్థులకు, పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

**అన్ని విధాలా అండగా ఉంటామని హామీ**

**కరీంనగర్,ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ:(బ్యూరో)**

అగ్ని ప్రమాదంలోసర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. కరీంనగర్లోని ఆదర్శనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదంలో దాదాపు 21 పూరి గుడిసెలు దగ్ధమయ్యాయి. బుధవారం ఉదయం ఘటన స్థలాన్ని మంత్రి పొన్నం పరిశీలించారు.

## జిల్లాలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన కార్పోరేటర్లు

ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ:(బ్యూరో)

జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ముగ్గురు సిట్టింగ్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ఇవాళ కాంగ్రెస్ లో చేరారు. గాంధీ భవన్ లో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ ఆలీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు మంచి పాలన అందుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలన చూసి యావత్ తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ వైపుకు చూస్తోందన్నారు. నిజామాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా కాంగ్రెస్ అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పల్లవి ప్రశాంత్ కు నాంపల్లి కోర్టులో ఊరట

హైదరాబాద్‌ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ:(బ్యూరో)

బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ కు నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. తనకు, తన సోదరుడికి జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని నాంపల్లి కోర్టులో ప్రశాంత్ పిటిషన్ వేయగా... బెయిల్ లో ఇచ్చిన కండిషన్ రెండు నెలలు పూర్తి అయిందని తెలిపాడు. రిలాక్సేషన్ కండిషన్ అప్లికేషన్ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు.. పల్లవి ప్రశాంత్, అతని సోదరుడు పోలీసులు ఎదుట హాజరు కావాల్సిన అవసరం లేదని ఆదేశాలు జారీ చేసింది. బిగ్ బాస్ సీజన్ 7 లో పాల్గొన్న ప్రశాంత్ విజేతగా నిలిచాడు. అనంతరం అన్నపూర్ణ స్టూడియో వద్ద అతని అభిమానులు నానా హంగామా సృష్టించారు. ఆర్టీసీ బస్సులపై దాడి చేశారు. అంతేకాకుండా బిగ్ బాస్ కంటెస్టెంట్ల కార్లపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంతి, అతని సోదరుడిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ పల్లవి ప్రశాంత్ తరఫున న్యాయవాదులు పిటిషన్ వేయగా.. శుక్రవారం నాంపల్లి కోర్టు తీర్పునిచ్చింది

## మేడారంలో అంతా తానై ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బందులు లేకుండా సమన్వయం

### సామాన్య వ్యక్తిలా సీతక్క బాధ్యతలు



ములుగు,ఫిబ్రవరి21అక్షరతెలంగాణ:(బ్యూరో)

: మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తజనం పోటెత్తింది. మేడారం జాతర బుధవారం నుంచి నాలుగు రోజులపాటు జరుగుతున్న క్రమంలో ఇప్పటికే లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న మేడారం జాతరకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి సీతక్క పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా సీతక్క అన్నీ తానై నడిపిస్తున్నారు. మేడారం జాతర నేపథ్యంలో జాతర ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం తరఫున ఇప్పటికే 110 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకొని మేడారంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని భావించిన మంత్రి సీతక్క, మేడారంలోనే ఉండి ఎప్పటికప్పుడు అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి వస్తున్న భక్తులు గద్దెల పైకి వెళ్లి అమ్మవార్లను దగ్గరగా దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క చెప్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గద్దెల పైకి వెళ్లడానికి వీలు లేకుండా తాళం వేసే వారని, అమ్మవారికి మొక్కులు, బంగారం గద్దెలపైకి విసిరి వెళ్ళవలసి వచ్చేదని, కానీ ఈసారి అందుకు భిన్నంగా సామాన్య భక్తులకు కూడా అమ్మవారి దర్శనం సునాయాసంగా దొరుకుతుందని చెబుతున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో, మేడారం జాతరకు మహిళలంతా సంతోషంగా రాగలుగుతున్నారు అని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేడారం జాతరకు వచ్చే క్రమంలో రోడ్ల పనులు కూడా పూర్తిచేసి, ఎక్కడా రవాణా ఇబ్బంది లేకుండా చూశారని, ట్రాఫిక్ పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టారని , ఈ జాతర తమ మనసుకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని భక్తులు చెబుతున్నారు. మంత్రి సీతక్క చొరవను కొనియాడుతున్నారు. దివాసి బిడ్డ అయిన సీతక్క వనదేవతలకు చేస్తున్న సేవ గొప్పదని, అమ్మల జాతర కోసం నిద్రాహారాలు మాని సీతక్క చేస్తున్న కృషి ప్రశంసనీయ మని కొనియాడుతున్నారు. జై సీతక్క అంటూ కితాబిస్తున్నారు.

## కరెంట్ తీగలు తగిలి పశువులకాపరి మృతి

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి21(అక్షరతెలంగాణ:(బ్యూరో) : అడవి పందుల కోసం పెట్టిన కరెంట్ తీగలకు తగిలి ఓ పశువుల కాపరి మృతి చెందాడు. ఈ విషాదకర సం ఘటన జిల్లాలోని టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది రైతులు మొక్కజొన్న చేనుకు అడవి జంతువుల నుంచి రక్షణగా వేసుకున్న కరెంటు వైర్లకు తగిలి అదే గ్రామానికి చెందిన అరకొండ మల్లయ్య (45)అనే పశువుల కాపరి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధం

జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి21(అక్షరతెలంగాణ:(బ్యూరో) విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధమైంది. ఈ సంఘటన బుధవారం గద్వాల పట్టణ పరిధిలోని చిన్న అగ్రహారం వద్ద చోటు చేసుకుంది. రూ.30 లక్షల వరకు సరుకులు మొత్తం కాలిబూడిదయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

# విరుష్క దంపతుల కుమారుడు అకాయ్

### ఆశీర్వాదం కావాలంటూ కోహ్లీ పోస్ట్



హైదరాబాద్‌ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ

సామాజిక మాధ్యమాల్లో 'అకాయ్' అనే ఈ పేరు వైరల్ అవుతోంది. ఇది ఎవరి పేరో కాదు, ప్రముఖ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దంపతులకు పుట్టిన కుమారుడి పేరు 'అకాయ్' అని పేరు పెట్టారు. వారిద్దరికీ ఇది రెండవ సంతానం, ఇంతకు ముందు వారికీ ఒక పాప, ఆమె పేరు వామిక. తమకి ఫిబ్రవరి 15న బాబు పుట్టాడని, అతనికి అకాయ్ అని పేరు పెట్టామని, ఆ బాబుకి అందరి ఆశీర్వాదాలు కావాలని సామాజిక మాధ్యమం ద్వారా వారిద్దరూ చెప్పారు. అయితే తమ ప్రైవేట్ లైఫ్ కి ఎవరూ భంగం కలిగించకూడదు అని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంతకీ అకాయ్ అంటే అర్థం ఏమిటి అనేది చాలామందికి కలిగే ప్రశ్న. ఎవరికీ వారు ఆ పదానికి అర్థం ఏమిటనేది వెతుకుతూనే వున్నారు. కొందరు అకాయ్ అంటే శరీరంలేనివాడు అని అర్థం వస్తుందని అంటున్నారు. అలాగే టర్కీ భాషలో 'అకాయ్' అంటే ప్రకాశించే చంద్రుడు అని కూడా అర్థం ఉందని అంటున్నారు. అందుకే తమ కుమారుడికి ఈ పేరు పెట్టారని కూడా కొందరి చర్చ. ఇక సంస్కృతంలో ఈ 'అకాయ్' అంటే అమరుడు, చిరంజీవి అని కూడా అర్థం వుంది అని అంటున్నారు. అకాయ్ అంటే అపరిమిత శక్తి అని కూడా ఒక అర్థం వుంది అంటున్నారు. అలాగే అకాయ్ పేరులో అనుష్కాలోని 'అ', కోహ్లి నుంచి 'క' తీసుకున్నారు అని కూడా ఒక వాదన వినిపిస్తోంది. అయితే 2021లో వీరికి పుట్టిన పాపకి వామిక అని పేరు పెట్టారు, ఆ పేరుకి అర్థం దుర్గామాత అని. ఇప్పుడు 2024లో అకాయ్ పుట్టాడు, అర్థం అందరూ వెతుకుతున్నారు. కానీ ఈ పేరు తామెందుకు పెట్టామో వారే తరువాత వివరణ ఇస్తారేమో చూడాలి. అనుష్క, విరాట్ ల వివాహం 2017లో జరిగింది.

## అవార్డ్ అంటే ఎంతో ఇష్టం అన్న షారూఖ్

హైదరాబాద్‌ఫిబ్రవరి21 అక్షరతెలంగాణదాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ అవార్డ్ అంటే నాకు ఎంతో ఇష్టమని బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అన్నారు దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 అవార్డుల కార్యక్రమం మంగళవారం రాత్రి ముంబైలో ఘనంగా జరిగింది. భారత సినీ ప్రముఖులతో పాటు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో సందడి చేశారు. ఇక ఈ అవార్డుల్లో గత ఏడాది విడుదలైన 'జవాన్', 'యానిమల్' చిత్రాలు పోటీ పడ్డాయి. 'జవాన్' లో నటనకు గాను ఉత్తమ నటుడిగా షారుక్ అవార్డు అందుకోగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నయనతార ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు. ఇక 'యానిమల్' సినిమాతో కలెక్షన్ల వర్షం కురిపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు.

## అనుమతిలేకుండా ఎస్పీ గాత్రం వినియోగం

### కీడాకోలా టీమ్‌కు ఎస్పీ చరణ్ నోటీసులు



హైదరాబాద్ ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ

టాలీవుడ్ లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ తరుణ్ భాస్కర్ సినిమా కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. తన తండ్రి ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే తాజాగా నష్టపరిహారం విషయమై అల్టిమేటమ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ వివాదంపై ఎస్పీ చరణ్ తరఫు లాయర్ స్పందిస్తూ.. అనుమతి లేకుండా లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను వాడుకున్నందుకు గాను కీడా కోలా టీమ్ క్షమాపణ చెప్పడంతో పాటు రూ.కోటి నష్టపరిహారం, రాయల్టీలో షేర్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఈ వివాదం రోజురోజుకు ముదురుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై దర్శకుడు తరుణ్ భాస్కర్ స్పందించాల్సి ఉంది. పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయూర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమాలోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా ఎస్పీ వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.



## నటుడిగా వస్తున్న శ్రీకాంత్ ఓదెల తమ్ముడు శశి

హైదరాబాద్‌ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ

నానితో 'దసరా' సినిమా చేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఆ సినిమాతో అందరికీ సుపరిచిత వ్యక్తి అయ్యారు. ఇప్పుడు అతని తమ్ముడు శశి ఓదెల చిత్ర పరిశ్రమలోకి ఆరంగేట్రం చేస్తున్నాడు. అయితే దర్శకుడిగా కాకుండా నటుడిగా పరిచయం అవుతున్నాడు. అదే 'దసరా' సినిమాలో నానితో పాటు చేసిన దీక్షిత్ శెట్టి కి కూడా మంచి పేరొచ్చింది, నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఆ దీక్షిత్ శెట్టి, శ్రీకాంత్ ఓదెల తమ్ముడు శశి ఓదెల కథానాయకులుగా ఓ సినిమా రాబోతోంది. ఈ సినిమాకి దర్శకుడు కె.కె, నిర్మాత సుధాకర్ చెరుకూరి. ఈ సినిమా నేపథ్యం 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియాడికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్వాహకులు కొన్ని రోజుల క్రితం ఈ చిత్రానికి సంబంధించి కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ఈ సినిమాని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికారికంగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మొదలెట్టారు. దీనికి 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రత్యేక అతిథిగా వచ్చి ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అలాగే ఈ చిత్ర టైటిల్ 'ఐఏఖి: కింగ్ - జాకీ - క్వీన్' గా కూడా ప్రకటించారు.

ఈ చిత్రంలో కింగ్‌గా దీక్షిత్ శెట్టి, జాకీగా శశి ఒదెలా, క్వీన్‌గా యుక్తి తరేజా కనిపించబోతోన్నారు. అందుకే ఈ చిత్రానికి ఐఏఖి కింగ్ - జాకీ - క్వీన్ అనే టైటిల్‌ను పెట్టారు. తాజాగా రిలీజ్ చేసిన ఈ టైటిల్ గ్లింప్స్‌తో సినిమాలోని ముఖ్య పాత్రలను పరిచయం చేశారు. రెండు తుపాకులు, గులాబీలతో ఈ మూవీ టైటిల్‌ను ప్రజెంట్ చేయడంతో ఈ మూవీ కథ ఎలా ఉండబోతోందో హింట్ ఇచ్చేశారు. పూర్ణచంద్ర తేజస్వి సంగీతం, నాగేష్ బానెల్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన నిఖిల్ దంపతులు

### చిన్నారిని ముద్దాడుతున్న ఫోటో షేర్



హైదరాబాద్‌ఫిబ్రవరి21 అక్షరతెలంగాణ

నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపును పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు.అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్.. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో.. ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.

## మట్టి మీద సిసి రోడ్ వేయిస్తున్న ఏఇ యశ్వత్



**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** కొత్త గూడ మండలం లోని జంగావానిగూడెం (రాంపూర్) గ్రామంలో నేతకానీ కాలనీ లో సిసి రోడ్ 100 మీటర్ల లకు 5 లక్షల రూపాయలు మంజూరు అయింది అయితే కాంట్రాక్టు ఏఇ యశ్వత్ కుమ్మక్కయి ప్రజలకు ఉపయోగ పడకుండా రోడ్ పని ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు దీనిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు

## ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కె.విజయభాస్కర రెడ్డిని సన్మానించిన కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్:** పాల్వంచ మండల అభివృద్ధి అధికారి గా బాధ్యతలు చేపట్టిన కె.విజయభాస్కర రెడ్డి ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎండిఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిని కొత్వాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల పంచాయతీ అధికారి నారాయణ, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదన్ రావు, ఎంపిటిసి సభ్యులు భూక్యా శంకర్, బానోత్ బాలాజీ, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన అధికారికి ఘన సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థలో 36 సంవత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయుత, అంకితభావం తో సేవలందించి ఈనెల 29 ఉద్యోగ విరమణ పొందుతున్న పి శశికాంత్ రవిని బుధవారం ఆర్జి- 3 జిఎం కార్యాలయంలో జీ.ఎం ఎన్. సుధాకర రావు,ఏ.పీ. ఏ ఇంఛార్జి జీ. ఎం కే.నాగేశ్వర రావు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ పీ.శశికాంత్ రవి సింగరేణి సంస్థలో 36 సంత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా, సీతారామం, ఎస్ వో టు జీ.ఎం జీ. రఘు పతి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధ కృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దిన్, డి.జీ.ఎం, ఐ. ఈ. డి కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ.రాజా రెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి ఇ.లక్ష్మి నారాయణ ,ఐ.టీ ఆర్.రాజేశ్వరి, ఎస్టేట్స్ ఎస్.శ్యామల లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ పోస్టర్ ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అక్షరం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగనం లో ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ 'కాన్ఫరెన్స్ 'పోస్టర్ ను మంగళవారం( ఐ ఏ ఎల్ )బాధ్యులు ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 24 న సెమినార్ జరుగుతుందని, ఈ సెమినార్ కు చీఫ్ గెస్ట్ గా బి. చంద్రకుమార్ రిటైర్డ్ జస్టిస్ హైకోర్టు, గెస్ట్ అఫ్ హానర్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవ రావు హాజరైవుతారని ఉదయభాస్కర్ రావు అడ్వకేట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగం మాధవరావు, వి. వి. సుధాకర్ రావు, జి. వి. హరిప్రసాద్, దుంద్ర రమేష్, మనుబోతుల సత్యనారాయణ, వి. కోటంరాజు, కిలారు పురుషోత్తమ్, మెందు రాజమల్లు, ఆర్. రామరావు, అరికల రవికుమార్,బండ్ల రాజశేఖర్, ఎల్. వి. దుర్గారావు, కే. నాగేశ్వరావు,తెల్లబోయిన రమేష్,ఎస్. రవికుమార్, కుమార్,విజయ్,బోడ మంగీలాల్,

# ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకం





**- పోలీస్ కమిషనర్**

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** ప్రజారక్షణలో పోలీసుల పాత్ర చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల తొమ్మిది నెలల పోలీస్ శిక్షణలో భాగంగా బుధవారం రామగుండం, వికారాబాద్,నారాయణపేట్ జిల్లాల నుండి ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రానికి చేరుకున్న193 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీసు యూనిఫాం సమాజంపై జవాబుదారీతనం పెంచుతుందన్నారు. శిక్షణ ఆనంతరం రోజువారీ సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో విధినిర్వహణ చేయాల్సి భాధ్యత ఉంటుందన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న మీరందరూ.. సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలని అన్నారు. నేరాల నియంత్రణ ,టెక్నాలజీ వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని అన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్క ట్రైనీ కానిస్టేబుల్ గుర్తుంచుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని తొమ్మిది నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరిన సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవం భగం కలగకుండా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో మంచి నడవడిక అలవాటు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు, నైపుణ్యత కలిగిన ఫాకల్టీ మంచి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్ , ఎస్ బి ఏసీపీ ప్రసన్న కుమార్ , ఏఓ అక్తరూనీసాబేగం, ఆర్ ఐ లు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయకుమార్ పాల్గొన్నారు.

# ఇంటర్, పది తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..

**- మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం.**
**- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్):** ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్ లను సమయానుకూలంగా నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

**గంట ముందే చేరుకోవాలి..**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 28 వ తేదీ నుంచి మార్చి 19 వ తేదీ వరకు నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4609 మంది, సెకండియర్ విద్యార్థులు 3934 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 18 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పదో తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ దాకా నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. మొత్తం విద్యార్థులు 6475 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 35 సెంటర్ లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు.

సమావేశంలో డీఈఐఓ మోహన్, డీఈఓ రమేష్ కుమార్, డీపీఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈ జానకి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మహేష్ బాబు, సెస్, పోస్టల్, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావేత్త న్యాయవాది స్థానికుడు కొప్పుల శంకర్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలి

**- అధిష్టానాన్ని కోరిన కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు**



**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ లో గత 30 ఏళ్లుగా కష్టపడుతూ కాంగ్రెస్ కార్యకర్తగా నాయకునిగా ఎస్సీ సెల్ లీగల్ కన్వీనర్ విద్యావేత్త న్యాయవాది స్థానికుడు కొప్పుల శంకర్‌కు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ పెద్దపల్లి ఎమ్మెల్యే అందరూ కృషిచేసి కష్టపడుతున్న వారికి పార్లమెంట్ టికెట్ కేటాయించేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు కోరారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాలుగా పార్టీ ఆదేశాల మేరకు కష్టపడుతూ అనేక పదవులను పొంది ఎమ్మెల్యే గెలుపులో కృషిచేసిన కొప్పుల శంకర్ సింగరేణి ఉద్యోగిగా న్యాయవాదిగా విద్యావేత్తగా ఎస్సీ లీగల్ సెల్ అధ్యక్షులు గా కొనసాగుతూ పార్టీ విధేయుడిగా ఉంటున్న శంకర్ కు పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ టికెట్ కేటాయించాలని ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని స్థానికునికి టిక్కెట్ ఇస్తే తామందరం కలిసికట్టుగా గెలిపించుకుంటామని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,ముస్తఫా,బొంతల రాజేష్ అన్నారు స్థానికేతరులకు టూరిస్టులకు టికెట్ ఇస్తే అభివృద్ధి కుంటుపడుతుందని గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని క్రమశిక్షణతో మెలుగుతున్న కొప్పుల శంకర్ కు టికెట్ ఇస్తే తామందరం కలిసికట్టుగా గెలిపించుకుంటామని టూరిస్ట్ గా వచ్చే డబ్బులు ఖర్చు పెట్టే నాయకులు ఈ ప్రాంతం అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయాలని స్థానిక సమస్యలు గతంలో కాక మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి వెంట అనంతరం వివేక్ లతో తిరుగుతూ వారు గెలుపులో గెలుపులో కృషిచేసి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మొక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గెలుపులో కీలక పాత్ర పోషించిన కొప్పుల శంకర్ కు టికెట్ ఇస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని సమస్యలపై అవగాహన ఉన్న శంకరును గెలిపించడానికి తమ శాసనం కృషి చేస్తామని అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర నాయకత్వం గుర్తించి కొప్పుల శంకర్ కు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కేటాయించాలని వారు ముక్తకంఠంతో అధిష్టానాన్ని రాష్ట్ర మంత్రి వర్గాన్ని,ముఖ్యమంత్రి,కేంద్ర అధినాయకత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్,కార్పొరేషన్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తఫా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,తిప్పారపు శ్రీనివాస్,గుంపుల తిరుపతి యాదవ్,మాజీ కౌన్సిలర్ బొమ్మక రాజేష్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు గడ్డం శ్రీనివాస్,యుగేందర్, ?హిమాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ లో భూ కబ్జాలను ఆపేవారు ఎవరు?

**ప్రజా ప్రతినిధుల ఆదేశాలను పట్టించుకోని అధికారులు**





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ఫిబ్రవరి-21(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలో గూడు లేని నిరుపేదల కొరకు గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 2008 సంవత్సరంలో సర్వేనెంబర్ 998,999,1001, లలో 13 ఎకరాల ఐదు గుంటల భూమి కొనుగోలు చేసి అధికారికంగా 162 మందికి లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగిందని, మిగిలిన ఖాళీ ఇండ్ల స్థలాలను కొంతమంది ఇతర గ్రామాల నుండి వచ్చి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన స్పందించక పోవడంతో అక్రమ ఇళ్ల నిర్మాణాలకు ఇందిరమ్మ కాలనీ అడ్డగా మారిందని సామాజిక కార్యకర్త చింతోజి బాలయ్య అన్నారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటీ నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడు లేని నిరుపేదల కోసం 156 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ముస్తాబాద్ గ్రామానికి చెందిన అర్హత కలిగిన లబ్ధిదారులకు అందించకుండా ఇతర ప్రాంతాల వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఇండ్ల పంపిణీలో ప్రభుత్వ ఆదేశాలకు తుంగలో తొక్కి అధికారులు తమ ఇష్ట రాజ్యాంగ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని,అన్నారు. మిగిలిన ఖాళీ ప్లాట్లను అక్రమార్కులు తమ ఇష్టానుసారంగా ఆక్రమించుకొని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారులకు పాలకులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఇదే ఆసరాగా చూసుకొని కొంతమంది ఉద్యోగులు డబ్బులకు ప్రలోభ పడి అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులే కాకుండా ఇతర ప్రాంతాల వారు ఇండ్ల స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడం వెనుక అసలు సూత్రధారులు ఎవరని,మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో నిండు సభలో ముస్తాబాద్ ఎంపీటీసీ గుండెల శ్రీనివాస్ అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ప్రస్తావించగా వెంటనే స్పందించిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జనగామ శరత్ రావు అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన నేటి వరకు అక్రమ నిర్మాణాల పైన చర్యలు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కొంతమంది గ్రామ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ప్రజలు పాలకులు అధికారులు కలసి సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందని మండలంలో అధికారులు మాత్రం ప్రజా ప్రతినిధుల ఆదేశాలను బేకాతర్ చేయడం ఏమిటని..? ప్రశ్నించారు.

ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ఇందిరమ్మ కాలనీలో జరిగిన అక్రమ ఇళ్ల నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామంలో గూడు లేని నిరుపేదలను గుర్తించి అధికారికంగా పట్టాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థిని చితకబాదిన తోటి విద్యార్థులు

- పర్యవేక్షణ లోపంపై తల్లిదండ్రుల ఫైర్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** మండలంలోని స్తంభంపెల్లి మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జానకిరామ్ అనే విద్యార్థి పై తన తోటి విద్యార్థులు చితకబాధగా అట్టి విద్యార్థి మంగళవారం హాస్టల్ ప్రహరీగోడ దూకి తన ఇంటికి వెళ్ళి తన గోడను తల్లిదండ్రులకు చెప్పాడు. ఇదిలా ఉండగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేశం కొట్టిన విద్యార్థులను ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంటికి పంపించాడు.విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు విద్యార్థి జానకి రాం తో పాటు పాఠశాల కు వచ్చి ప్రిన్సిపాల్ ను నిలదీశారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూకొట్టింది వాస్తవమేనని కొట్టిన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు జానకి రామ్ తల్లిదండ్రులతో మరోసారి ఇలా జరగదని హామీ ఇచ్చారు.పాఠశాలలో ప్రిన్సిపాల్ వ్యవహార శైలి సరిగ్గా ఉండదని,అలాగే పాఠశాలలో పర్యవేక్షణ లోపం ఉందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తల్లిదండ్రులతో స్థానిక ఎస్సై ఉమాసాగర్ మాట్లాడి విషయాన్ని సద్దుమణిగించారు

## రూ.5 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం



**జనగామజిల్లా / రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 21:**మండల కేంద్రంలోని మిత్ర కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులను బుధవారం స్థానిక జడ్పిటిసి బొల్లం అజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల కోరిక మేరకు జెడ్పీ నిధులతో ఈ మురుగు కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొలుపుల రవి,కొన్నే సతీష్ కుమార్, తాటి భాస్కర్, ఇమ్మడిశెట్టి సత్యనారాయణ,ఎండి. రఫీక్,రాజు,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉంది..

- రాష్ట్ర వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్) ఖమ్మం :** గత పాలకుల హయాంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ అస్తవ్యస్తమైనదని , అందు కొరకు విద్యారంగంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఉత్తమ సంస్కరణలను తీసుకువచ్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని వ్యవసాయ , సహకార , మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి త్వరలో జరగబోయే పి.ఆర్.టి.యు అభినందన సభకు ఆహ్వానించారు దీంట్లో భాగంగా పిఆర్టియు నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు . అనంతరం కాంట్రాక్ట్ టీచర్లు మరియు స్కావెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తుమ్మలకు విన్నవించారు . మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వీలైనంతవరకు తమ సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తాం అన్నారు అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు మట్ట శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్ కుమార్ , రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీమతి చావా శ్రీదేవి , జిల్లా నాయకులు పుసులూరి ఉపేందర్ , సామినేని మంగయ్య , ఎస్కె కుదుస్ , కాంట్రాక్ట్ టీచర్ల జిల్లా ప్రతినిధి రమాదేవి , కల్పన మరియు స్కావెంజర్లు పాల్గొన్నారు . మంత్రి వెంట సాధు రమేష్ రెడ్డి , పిఏ బోడపూడి రంజిత్ తదితరులు ఉన్నారు .

## మాదిగల జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** హైదరాబాద్: మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో తాజాగా చేపట్టిన మాదిగల జోడో యాత్ర వాల్ పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. పిడమర్తి ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని ఆయన నివాసంలో కలిసి..యాత్ర గురించి వివరించారు. మాదిగల పంతం..కేంద్రంలో బీ జే పీ అంతమని తెలిపారు. కేంద్రం మాదిగలను విస్మరిస్తోందని, మాదిగ జాతిని మేలుకొలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు.
ఈ సందర్భంగా..మంత్రి పొంగులేటి స్పందిస్తూ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక చైర్మన్ ఒక్కలగడ్డ సోమచంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

## అమ్మవార్లదర్శనానికి మేడారం బయలుదేరిన జడ్పీటీసీ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 21:** మహాకుంభ మేళాను తలపించే మేడారం గిరిజన జాతరకు భక్తులుపెద్ద ఎత్తున తరలివెళ్తున్నారు. సమ్మక్క – సారలమ్మ దర్శనానికి రఘునాథపల్లి జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ ) నిలువెత్తు బంగారం( బెల్లం)తో బుధవారం మేడారంకు తన కుటుంబ సభ్యులతో అమ్మవార్ల దర్శనానికి బయలుదేరి వెళ్లారు, జాతర నేపథ్యంలో గ్రామాలన్నీ ఖాళీ అయ్యాయి, రెండేళ్లకోసారి నిర్వహించే జాతరకు రఘునాథపల్లి మండలం నుండివేలాది మందికి పైగా భక్తులు వెళ్లారని అంచనా,మండల కేంద్రంలోని లోని ఆర్టీసీ బస్టాండ్ వెనకాల ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ నుంచి వేలాది మంది భక్తులు 36బస్సు సర్వీసుల్లోమేడారం బయలుదేరి వెళ్లారు. కిరాణా దుకాణాల ఎదుట బంగారం (బెల్లం) కొనుగోళ్లతో పండుగ వాతావరణం నెలకొంది.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి.
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి.
- ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్ ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క.
- సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు.
- సింగరేణి అభివృద్ధి,సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 21/అక్షరం న్యూస్:** సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను,అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు.డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు.వారసుల వయో పరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్ ను ఆదేశించారు.కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించం..





- సకాలంలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు
- రామవరంలో రోడ్డు నిర్మాణపనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్ :** పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని కొత్తగూడెం శానసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో రామవరం ఏరియా 7, 10 వార్డుల్లో కోటి రూపాయల డిఎంఎఫ్ నిధులతో నిర్మించనున్న ప్రధాన రహదారుల నిర్మాణం పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో కూనంనేని మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న నిర్మాణ పనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణపనులపై ద్రుష్టి సారించి లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ సాహితి, పదో వార్డు వార్డు కౌన్సిల మునిగడప పద్మ, ఏడో వార్డు కౌన్సిలర్ పులి గీత, 8, 11వ వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానికులు మునిగడప వెంకటేశ్వర్లు, వంగ వెంకట్, పెయ్యల రంగారావు, ఎస్.కె.ఫహీమ్, ఖయూమ్, గోపాల్, జి. శ్రీనివాస్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

- రామవరంలో మార్కెట్ ,బ్యాంకు మంజూరు కొరకు ఎమ్మెల్యే కూనంనేనికి వినతి పత్రం అందించిన పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ రామవరం లో శిథిలావస్థలో ఉన్న పాత సింగరేణి సూపర్ మార్కెట్ స్థలంలో వీధి వ్యాపారులకు నాలుగు వైపులా షాపింగ్ కాంప్లెక్స్, మధ్యలో పార్కింగ్ స్థలం, పైన జాతీయ బ్యాంకు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ వినతి పత్రం అందించారు.

రామవరం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వినోద్ పత్రం అందించిన అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రామవరం ప్రాంతం సింగరేణి ప్రాంతమని, సింగరేణి కార్మికులకు పుట్టినిల్లని, సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో యూనియన్ కొమురయ్య నుండి అనేక పోరాటాలు చేశామని ఆ పోరాట ఫలితంగానే ఇవాళ కార్మికులు అనేక హక్కులు సాధించుకున్నారని అన్నారు. రామవరం ప్రాంతం అన్న, రామవరం ప్రజలు అన్న నాకు ఎంతో అభిమానం అని నా గెలుపులో ప్రముఖ పాత్ర వహించిన రామవరం ప్రజలను ఎప్పటికీ మరువలేనని అన్నారు. రామవరం అభివృద్ధి కొరకు ఎప్పటినుండో ఇక్కడ ప్రజలు, వ్యాపారుల చిరకాల కోరికలైన జాతీయ బ్యాంకు వీధి వ్యాపారులకు మార్కెట్ దాని మధ్యలో పార్కింగ్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన మేరకు కృషి చేస్తానని ఆయన సందర్భంగా హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందించడాన్ని స్థానిక ప్రజలు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# కరెంట్ షాక్‌తో ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్:** మండలంలోని బుధరావు పేట లో కరెంట్ షాకు గురయిన బుధరావు పేట గ్రామనికి చెందిన అనపర్తి సంజీవ మృతి చెందగా మరొక ముగ్గురు అనపర్తి మహేష్,ప్రశాంత్, ఉప్పలయ్య ఆరోగ్య పరిస్థితి లు నర్సంపేట జిల్లా హాస్పిటల్ కెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ తో మాట్లాడిన నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు అలాగే ,ప్రమాద వివరాలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి తెలియ పరచగా సంఘటన తీరుపై విచారం వ్యక్తం చేశారు వెంటనే ట్రాన్స్కో డి ఈ నర్సంపేట తో మాట్లాడి మృతుడి కుటుంబానికి ప్రభుత్వం పర సహాయం అందెలాగా చర్యలు తీసుకోవాలని క్షతగాత్రులకు మెరుగాయిన వైద్యం అందించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అదేశించినట్టుగా రవిందర్ రావు బాధిత కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో
గూడూరు మాజీ %ఓజుౕఎ% కోడిదల సంజయ్ కుమార్ బుధరావు పేట ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి, మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు ,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లాల్ సాహెబ్, మాజీ ఎంపీటీసీ లింగిడి వెంకన్న, బత్తిని సునీల్ చెడుపాక రామస్వామి తదితరులు పాల్గొన్నరూ.



# సంఘ అభివృద్ధిలో సభ్యులు భాగస్వామ్యం కావాలి





**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 21 (అక్షరం న్యూస్):** సహకారం ద్వారా సమృద్ధి అనే కేంద్ర ప్రభుత్వ నినాదంతో ములుకనూరు సహకార పరపతి సంఘం సభ్యులతో అవగాహన కార్యక్రమం జరిగింది. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని సంఘ ప్రధాన కార్యాలయ అవరణంలో అవగాహన శిబిరం నిర్వహించారు. సంఘ నిర్వహణ, నిబంధనలు, వ్యాపార అభివృద్ధిలో సభ్యుల భాగస్వామం తదితర అంశాలపై ఈనెల 15 నుండి 23 వరకు అవగాహన సదస్సులు జరుగుతుండగా ఇప్పటి వరకు 783 మంది సభ్యులు శిబిరంలో పాల్గొన్నట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. సభ్యులతో అవగాహన అనే అంశం వారిలో బాధ్యత మరింత బలోపేతంతో పాటు యాజమాన్యానికి సహకరించడానికి దోహదపడుతుందన్నారు. సభ్యులకు వివిధ అంశాలపై సహకార నిర్వహణ సంస్థ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ టి. శ్రీనివాస్ అవగాహన కల్పించారు. సహకార సంఘ నిర్వహణలో ములుకనూరు సహకార సంఘం భారత దేశంలోనే రైతులకు అన్ని రకాల సేవలు అందించే ఒక గొప్ప సంస్థగా, ఆదర్శప్రాయంగా పనిచేస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలి

**- పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి.**




**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య భద్రత నిర్వహణ చూసే ఎస్ ఎస్ సి ఏజెన్సీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సంబంధిత కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సమావేశం జరిగింది. అనంతరం ఎస్ఎస్సి ఏజెన్సీ కార్మికుల వేతనాల కోతలు పీఎఫ్ ఈఎస్ఐ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ టెండర్స్ ప్రక్రియ పూర్తి చేసి జీవో నెంబర్ 60 ప్రకారం పెరిగిన కొత్త వేతనాలు తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం పదివేల రెండు వందల రూపాయల వేతనం చెల్లించాల్సి ఉన్న సంబంధిత ఎస్ఎస్సి ఏజెన్సీ నిర్వాహకులు 2017 నుండి ఇప్పటివరకు కేవలం 7600 వేతనం చెల్లిస్తూ కార్మికుల వేతనాలను అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో కూడా పారదర్శకత లేదని ఎంత పిఎఫ్ చెల్లిస్తున్నారో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా ఆసుపత్రి స్థాయి నుండి జనన ఆస్పత్రి స్థాయికి పెరిగిన దీనికి తగినంత పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సిబ్బంది పెరుగకపోవడం చేత కార్మికులపై అదనపు పనిభారం పడుతున్నదని అన్నారు.తగినంత కార్మికుల సంఖ్య లేకపోయినా ఒక్కో కార్మికురాలు మూడు నాలుగు విభాగాల వార్డులలో పని చేయిస్తున్నారని దీనితో కార్మికులు అనారోగ్యాల బారిన కూడా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ కార్మికుల బాగోగులు చూసుకోకుండా కనీసం నాణ్యమైన క్లీనింగ్ మెటీరియల్స్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రశ్నించిన కార్మికులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ మహిళలు అని చూడకుండా దురుసుగా కించపరిచే విధంగా దూషిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ ఏజెన్సీ ఆగడాలపై ఇప్పటికి అనేక పర్యాయాలు ఫిర్యాదులు చేసిన చర్యలు లేవని అన్నారు. తక్షణమే విచారణ జరిపి ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టి రద్దు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టి కార్మికులకు 2017 నుండి ఏరియర్స్ తో కలిపి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ టెండర్లను తక్షణమే పూర్తి చేసి జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ శంకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీనివాస్ బాల పిరు ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది మణెమ్మ, గౌరమ్మ,మహేశ్వరి,అలివేల,బురాన్ బీ,రేణుక, అలివేల తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్ లీజుదారులతో ఆర్డీఓ సమావేశం

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి -21 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఆధ్వర్యంలో ఉన్న 26 షాప్ లతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ లీజు దారులతో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్.మధు మోహన్ బుధవారం కళాశాలలో రివ్యూ నిర్వహించారు. 2024 మార్చి 31తో షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న 26 షాపులకు లీజు గడువు ముగుస్తున్న నేపథ్యంలో, లీజుకొనసాగింపు, అద్దె చెల్లింపు, తదితర అంశాలపై లీజుదారులతో నిర్వహించిన సమావేశంలో చర్చించడం జరిగింది. త్వరలోనే 26 షాపుల లీజుపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, 17 మంది షాప్ లీజుదారులు, లెక్చరర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రెట్టింపు ఉత్సాహంతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

**- న్యాయం వైపు కౌన్సిలర్లు నిలబడ్డారు, వారికి పేరు పేరునా కృతజ్ఞతలు మున్సిపల్ చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి**

**- మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ని ఘనంగా సన్మానించిన కౌన్సిలర్లు**



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం / ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్ బీ నిరాదరణ ఆరోపణలు ఎదుర్కొని అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొని ,ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన కోరం లో నెగ్గి న మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ తన బాధ్యతలను నిర్వర్తించేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయం లోని తన ఛాంబర్ కు విచ్చేసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ని పట్టణ కున్సిలర్లు శాలువాతో ఘనంగా సన్మానించి ,కేకు కటింగ్ చేసి గజమాలతో ఘనంగా సత్కరించి ,శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ న్యాయం వైపు కౌన్సిలర్లు నిలబడ్డారని ,దాని ఫలితంగానే అవిశ్వాసంలో నెగ్గి మరల చైర్పర్సన్ గా కార్యాలయానికి రావడం జరిగిందని ,తన మీద నమ్మకంతో అవిశ్వాసం నెగ్గేందుకు సహకరించిన ప్రతి ఒక్క కౌన్సిలర్ కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారము డబ్బు ఉంటే చాలు , అహంకారం తో ఏదైనా చేయవచ్చు అనుకున్న వారికి తగిన గుణపాఠం లభించిందని, మంచి చేసిన వారికి దేవుడు ఎప్పుడు మంచి చేస్తాడని, ప్రజల అవసరాలను తీరుస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీ నీ అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ కౌన్సిలర్ గా మద్దతు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, దీనివల్ల వార్డులలో మా గౌరవం రెట్టింపు అయిందని అన్నారు .కౌన్సిలర్లు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు తీసుకొచ్చిన ఘనత చైర్ పర్సన్ గా కాపు సీతాలక్ష్మికి మాత్రమే దక్కిందని, అటువంటి వారి నాయకత్వంలో మేము ఉండడం వారికి మద్దతుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఉద్యోగులు, కార్మిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 21 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈరోజు అనగా 22-02-2024 రోజున శివరాత్రి జాతర దృష్ట్యా విద్యుత్ మరమత్తుల కారణంగా చెక్కపల్లి రోడ్, భగవంతరావు నగర్, కాలేజీ రోడ్, శ్యామకుంట, బద్దిపోచమ్మ ఏరియా, టెంపుల్ ఏరియా లలో మరియు కట్టుకాల్వ, కోరుట్ల బస్టాప్,మల్లారం రోడ్, సాయి నగర్, మార్కండేయ నగర్ ఏరియా లలో ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును.. కావున పట్టణ ప్రజలు, విద్యుత్ వినయోగదారులు సహకరించగలరని మనవి.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ నుండి తిరిగి తన స్వగ్రామమైన బిల్లుపాడు వచ్చిన సందర్భంగా నాయకులందరూ కలిసి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి రమేష్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గణేశుల రవి, ఎర్రి నరసింహరావు, మాజీ సర్పంచ్ ఆదూరి దాసురావు, తవిడిశెట్టి యుగంధర్, వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిపిఎఫ్ పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించండి

**- టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి- 21 (అక్షరం న్యూస్):** నేడు టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్ లు జెడ్పి సీఈవో ఉమారాణి గారిని కలిసి ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని రకాల పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యాయుల ఖాతాలను మన జిల్లాకు షిఫ్ట్ చేసిన తర్వాత ఇంతవరకు ఏలాంటి ఫైనల్ బిల్లులు, పార్ట్ ఫైనల్ బిల్లులు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ ఆఫీస్ నుంచి విడుదల కాలేదన్నారు. ఇతర జిల్లాల నుండి మన జిల్లాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల యొక్క ఖాతాలను మన జిల్లాకు షిఫ్ట్ చేయించాలన్నారు. అదేవిధంగా అన్ని రకాల పెండింగ్ బిల్లులను ఏలాంటి జాప్యం లేకుండా వెంటేనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్, జిల్లా కౌన్సిలర్ గాజంగి విష్ణు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడా రాక్షసుడా...?

**- మార్కుల పేరుతో విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి..**

**- పి.డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్.**




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** విద్యార్థులను చితకబాదిన తెలుగు ఉపాధ్యాయుడు తగ్గిన ఒక్కో మార్కుకు ఒక్కో దెబ్బ అంటూ విద్యార్థుల పై దాడి చేసిన ఉపాధ్యాయుడు పై చర్య తీసుకోవాలని పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ స్థానిక నగర కమిటీ సమావేశం లో పాల్గొని ఉపాధ్యాయులపై మరియు జిల్లా అధికారుల పై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ. . 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠశాల గదిలోకి బంధించి గదికి బేడం వేసి చేతి కర్రతో పెత్తులతో విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డాడిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుందిని ఘటన పై పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల లో విద్యార్థులకు తెలుగు పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు.. తెలుగు సబ్జెక్టులో 100కు 51 నుంచి 71 మార్కులు వచ్చిన సరే తగ్గిన మార్కుకో దెబ్బ చొప్పున 20 మంది విద్యా ర్థులను తీవ్రంగా కర్రలు బెల్టతో కొట్టారని. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలకు తట్టు కోలేక విద్యార్థులు హాస్టల్ ఆవరణను వదిలి బయటకు పరు గులు తీయడం వాలన విద్యార్థులకు చేతులు కాళ్ళకు గాయాలపాలయ్యారన్నారు. కావున తక్షణమే విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు మరియు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్ , పృథ్వీ, విష్ణు , నాగుల్ మీరా, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులుగొడవలలో తలదూర్చి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**-ఎస్ ఐ ఉమా సాగర్**



**వెల్గటూర్/జగిత్యాల/ అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని స్తంభంపెల్లి మహాత్మా జ్యోతి పూలే రెసిడెన్షియల్ స్కూల్లో గతరెండు రోజుల క్రితం ఒక విద్యార్థిపై తోటి విద్యార్థులు జరిపిన దాడి దృశ్య ఎస్సై ఉమాసాగర్ స్కూల్లో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనవసరమైన గొడవలలో తలదూర్చి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేసే దిశగా కష్టపడి చదివి, తోటి విద్యార్థులు అందరూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.

## కుక్కల బెడద.. కోతుల హంగామా..

- భయపెడుతున్న కోతులు.. హడలెత్తిస్తున్న కుక్కలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-21(అక్షరం న్యూస్):** ఇప్పుడు పల్లెల్లో ఒకవైపు కుక్కలు మరోవైపు కోతులు ప్రజల కంటి నిండా పునుగు లేకుండా చేస్తున్నాయి అటవీ ప్రాంతంలో ఉండవలసిన కోతులు ఏళ్లుగా మనం వీడి జనం మధ్యలోకి రావడంతో చిన్నారులతో పాటు మహిళలు వృద్ధులు ఆందోళనకు గురవుతున్నారు .ఇళ్లలో ఉండే కుటుంబ సభ్యులు తలుపులు వేసుకొని లోపలే పనులు చేసుకోవాల్సిన దుస్థితి దాపురించింది .తలుపు తెరిచి బయటకు వెళ్లిన కొద్దిసేపట్లోనే కోతులు ఇంట్లోకి దూరం వస్తువులను పట్టుకెళ్లడం చేస్తున్నాయి వాటిని తరిమేందుకు ప్రయత్నిస్తే దాడికి పాల్పడుతున్నాయని వాపోతున్నారు. వీటితోపాటు వీధి కుక్కలు రోడ్ వెంట గుంపులు గుంపులుగా ఉంటున్నాయి. దారుల పై వచ్చే వెళ్లే వారిని కరుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంట పరిగెడుతుండగా పలుమార్లు భయంతో వేగంగా వెళ్లి అదుపుతప్పి పడిపోతున్నారు. మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో కుక్కలు, కోతుల బాధకు పెడుతూ ప్రజలు సతమతమవుతున్నారు చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండాకుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నతాధికారులు స్పందించి వీటి బెడద నుంచి తప్పించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

## ఆటో డ్రైవర్లకు ఏఐటియుసి గుర్తింపు కార్డులు

- పంపిణీ చేసిన పువ్వాడ..



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలోని ఆటో డ్రైవర్లకు ఏఐటియుసి గుర్తింపు కార్డులను ఇచ్చింది. బుధవారం మమత అడ్డాలోని ఆటో కార్మికులకు సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు గుర్తింపు కార్డులను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రయాణికులను గౌరవించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆటో డ్రైవర్ల మనుగడ ప్రశ్నార్థకమైందని ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల సానుకూల ధృక్పథాన్ని ప్రదర్శించాలని కోరారు. ఆర్థికంగా చేయూతనివ్వాలని ప్రత్యేక రుణ సౌకర్యం కల్పించాలని పువ్వాడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, బిజి క్లెమెంట్, ఏనుగు గాంధీ, ఆటో కార్మికులు ఆముదాల వెంకన్న, ఉపేందర్, సందీప్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23వ తేదీన శ్రీ రుక్మిణి వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ ఫిబ్రవరి- 21 (అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో శ్రీ శృంగేరి మఠం శాఖ వాసుదేవ ఆశ్రమంలో శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రేపాక రామశర్మ. రేపాక రాజేంద్ర శర్మ లు తెలిపారు.తేదీ 22 గురువారం రోజున గణపతి పూజ ,స్వస్తి వచనము,ఋత్వి గ్వరణము, అఖండ దీపారాధన మూలమూర్తులకు పురుష సూక్త అభిషేకం, నూతన వస్త్రాలంకరణ పూజ మహా నివేదన తీర్థప్రసాద వితరణ కొనసాగునని... తేదీ 23 శుక్రవారం రోజున సామూహిక సత్యనారాయణ వ్రతాలు మహా నివేదన తీర్థప్రసాద వితరణ ప్రదోష పూజ, తేదీ 24 శనివారం రోజున స్వామి వారికి నిత్య పూజ, శ్రీ రుక్మిణి వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం, తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం జరుప బడునని తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని ధన,వస్తు రూపేణా అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## గద్దెకు చేరుకున్న సారలమ్మ

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- నేడు సమ్మక్క రాక..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 21(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం గిరిజన సాంప్రదాయం ప్రకారం కోయ పూజారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సారలమ్మ గద్దెకు చేరుకుంది. భక్తులు సందడి, శివసత్తులు పూనకాలతో సారలమ్మ కు ఘన స్వాగతం పలికారు. సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సారలమ్మ గద్దెకు చేరే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన గూడ్స్ఆటో..

- ఇద్దరి పరిస్థితి విషమం

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-21(అక్షరం న్యూస్):** సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి పై మండలంలోని నామాపూర్ బస్టాండ్ దగ్గర లింగన్నపేట వైపు నుండి వస్తున్న టీఎస్ 3 యుబి 75 0 5 నంబర్ గల గూడ్స్ ఆటో ముస్తాబాద్ వైపు నుండి ఏపీ 15 ఏవి 26 28 నెంబర్ గల హెచ్ఎఫ్ డీలక్స్ బైకును ఢీ కొట్టడంతో బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డుపై పడిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు వారిని చూసి పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అత్యవసరంగా ప్రమాద స్థలాన్ని చేరుకొని బాధితులు ఇద్దరి ని హుటాహుటిన చికిత్స నిమిత్తం సిరిసిల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. బైక్ పై వస్తున్న వ్యక్తులు లింగన్నపేట వాసులుగా గుర్తించి వారికి సమాచారం. ఇచ్చినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలుసుకొని అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు



# పది పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

- పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే నెల 18 నుండి 02-04-2024 వరకు
- పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి
- పదవ పరీక్షలకు గాను 303 పరీక్ష కేంద్రలను, ప్రశ్న పత్రాలను భద్రపరచడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు
- విద్యార్థులు, సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదు
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.21/ అక్షరం న్యూస్బీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, వైద్య, పంచాయితీ ,మున్సిపల్ ,విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే నెల 18-03-2024 నుండి 02-04-2024 వరకు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయాలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించబడతాయని, 1 భాష కు (037/04%ం%) సమయాలు ఉదయం 9.3%శీ% నుండి 12.50 మధ్యాహ్నం వరకు మరియు సైన్స్ పేపర్ 1 ,2 వేర్వేరు రోజులలో ఉదయం 9.30 నుండి 11:30 వరకు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.పది పరీక్షలకు మొత్తం 12,341 విద్యార్థులు పాల్గొంటున్నారని ,ఇందులో బాలురు 5,900, బాలికలు 6,441 పరీక్షకు హాజరు కనున్నారని, ఈ పరీక్షలకు గాను 303 పరీక్షా కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్న పత్రాలను భద్రపరచడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని మరియు పరీక్షల నిర్వహణకు గాను చీఫ్ సూపరిడెంట్లు 73, డిపార్ట్మెంటల్ అధికారులు 73, ఇన్విజిలేటర్స్ 720 మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 5 నియమించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ విధించాలని సూచించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని చెప్పారు .పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పై చెక్ లిస్టు తయారు చేయాలని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతోపాటు తగినన్ని మందులను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలకు బార్డర్ ను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పంచాయతీ మున్సిపల్ అధికారులు పరీక్ష కేంద్రాలలో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సురక్షిత చల్లని మంచినీరు సరఫరా చేయాలని. విద్యుత్ కు అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, ఇతర డిపోల నుంచి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లు లేఖలు రాయాలని చెప్పారు, విద్యార్థులు భయాందోళనలకు గురి కాకుండా, ధైర్యంగా పరీక్షలు రాసినందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వద్దని పరీక్షలకు కొద్ది రోజే సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహిస్తూ సన్నద్ధం చేయాలని, నూరు శాతం ఫలితాలు సాధించు విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు కేటాయించిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు డీఈవో వెంకటేశ్వర చారి కి సూచించారు. విధులు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ పాసులు జారీ చేయాలని డ్యూటీ పాసులు లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాల్లోకి అనుమతించవద్దని చెప్పారు. విద్యార్థులు కానీ, విధులు నిర్వహించే సిబ్బంది కానీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిశిత పరిస్థితి పరిశీల తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. పరీక్షలు గురించిన సందేహాలు మరియు సలహాలు విద్యార్థులకు అందిచుటకులను జిల్లా కేంద్రంలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు .ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులు పరీక్షల పట్ల తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోగలరని సూచించారు. హెల్ప్ లైన్ సెంటర్ నెంబర్లు మాధవరావు ఏ సి జి ఈ 8919279238, టీజేఎస్ వి ప్రసాద్ క్లర్క్ 9701842606, కే నవీన్ క్లర్క్-9705547915 సంప్రదించాలని పేర్కొన్నారు.

### ఇంటర్ పరీక్షలు నిర్వహణకు సర్వం సిద్ధం

ఈ నెల 28వ తేదీ నుండి మార్చి19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగనున్నాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మొదటి సంవత్సరం 10,200 మంది, 2వ సంవత్సరం 9,277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరిక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 16 పోలీస్ స్టేషన్స్ లో ప్రశ్న పత్రాలను బద్రపరచనున్నట్లు చెప్పారు. 36 మంది ఛీఫ్ సూపరిన్టెండ్లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లుకు విధులు కేటాయించినట్లు చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడర ని నిబంధన అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. విద్యార్థులు పరీక్షల గురించిన సందేహాలు నివృత్తి కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించి పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేసుకోగలరని ఆమె తెలిపారు. బి. బిక్షం, జూనియర్ అసిస్టెంట్ 9704661714, ఈ. శివకుమార్ జూనియర్ అసిస్టెంట్ 9346913069 ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఎల్ పి ఓ రాజీవ్ కుమార్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డీఈఓ వెంకటేశ్వరా చారి, విద్యుత్ శాఖ అధికారులు వెంకటరత్నం, ప్రభాకర్ రావు, కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ విజయబాబు మున్సిపల్ కమిషనర్ కొత్తగూడెంశేషు, మున్సిపల్ కమిషనర్ పాల్వంచ కే మురళి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరపై ఎస్సారెస్పీ అధికారులతో సమీక్ష

- పెద్దపల్లి శాసనసభ్యులు శ్ చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 అక్షరం న్యూస్ట** పెద్దపల్లి ఆర్ %ు% బి భవన్లో పెద్దపల్లి నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని భక్తులకు నియోజకవర్గంలో నీటి పారుదల విషయంలో ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని సంబంధిత అధికారులతో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ ఈ, ఈఈ, డీఈ లు, ఉన్నత అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు





- ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 21 /అక్షరం న్యూస్ :** గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తుల పై స్పెషల్ డ్రైవ్. నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుధవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీస్స్టేషన్ లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ తాగి వాహనాలు తీసేటప్పుడు వాహనదారులు వారి యొక్క కుటుంబసభ్యుల గురించి ఒక్కసారి ఆలోచించాలని ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సెలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు. మళ్లీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ హెచ్చరించారు. పట్టణం లోని వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఇక నుండి ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం దుకాణాల్లో తనిఖీ..






- ఎమ్మార్పీ కంటే అధిక ధరలు విక్రయిసన్న వైన్ షాపును సీజ్ చేసిన అధికారులు...

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని మద్యం దుకాణాల్లో స్టేట్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మధిర రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా గల శ్రీనివాస శబరి వైన్స్ లో కస్టమర్లకు మద్యాన్ని ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తుండటంతో ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు దీనిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులకు తెలియజేయడంతో షాపు లైసెన్స్ సస్పెన్షన్ విధించి షాపును సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వైరా ఎక్సైజ్ సీఐ మమతా, ఎస్సై రతన్ ప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మమత మాట్లాడుతూ మద్యం షాపుల్లో మద్యం ధరలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.